# ఆకాశ తీర్పు

ASMANI FAISLA

: రచన :

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహ్ మౌఊద్, మహ్దీ మౌఊద్ అలైహిస్సలాం

# ఆకాశ తీర్పు

**రచన**

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని**

**మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం**

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్యా ఖాదియాన్

آسمانی فیصلہ

| | | |
|---|---|---|
| పుస్తకము పేరు | : | ఆకాశ తీర్పు |
| కూర్పు | : | హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం |
| అనువాదము | : | హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ |
| ముద్రణ | : | 2024 |
| ప్రతులు | : | 300 |
| ముద్రణాలయం | : | ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్ |
| ప్రచురణ | : | నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా. |

| | |
|---|---|
| Name of Book | : **Aakaasha Teerpu (Asmani Faisla)** |
| Author | : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam |
| First Edition | : 2024 |
| Copies | : 300 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**

**www.alislam.org**
**www.ahmadiyyamuslimjamaat.in**

# విషయ సూచిక


| క్ర.సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | IV |
| 2. | రచయిత ఫోటో | VII |
| 3. | రచయిత పరిచయం | VIII |
| 4. | పుస్తక పరిచయం | IX |
| 5. | ప్రథమ ఉర్దు టైటిల్ | XV |
| 6. | ప్రథమ ఉర్దు టైటిల్ అనువాదము | XVI |
| 7. | మియాఁ నజీర్ హుసేన్ అసత్య ఫత్వా వాస్తవికత, వారిని కల్పిత విజయ యదార్థ గాథ మరియు వారికి, వారితో ఏకీభవిస్తున్న ప్రజలకు ఆకాశ తీర్పు వైపు ఆహ్వానము | 1 |
| 8. | ఆకాశ తీర్పు | 18 |
| 9. | డాక్టర్ జగన్నాథ్ గారు జమ్ము రాష్ట్ర ఉద్యోగికి ఆకాశ సంకేతముల వైపు ఆహ్వానం | 45 |
| | న్యాయమూర్తులు గమనించవలసిన విషయం | 49 |
| 10. | మీర్ అబ్బాస్ అలీ గారు లుధ్యానా నివాసులు | 53 |
| 11. | సమాచారం | 64 |
| 12. | ప్రకటన | 67 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

# తొలి పలుకులు


మసీహ్ నాస్రీ (అ) జీవన్మరణ సమస్య గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో చర్చించుటకు మియాఁ నజీర్ హుసేన్ ఢిల్లీ గారు మరియు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారితో పాటు మరికొందరు ఉలమాలు (విద్యావంతులు) నిరాకరించినను వారి (అ)ను అవిశ్వాసులని ప్రకటించడం విడిలిపెట్టనప్పుడు హుజూర్ (అ) 1891 సం॥ డిసంబర్ నెలలో 'ఆస్మానీ ఫైస్ల' (ఆకాశ తీర్పు) అను పుస్తకంను రచించారు. ఇందులో వారి అవిశ్వాస ఫత్వా వాస్తవికతను బహిర్గపరుస్తు ఉలమాలు, పీఠాధిపతులతో పాటు ప్రత్యేకంగా అందరి నాయకులైనందుకు విధిగా ముస్లింలలో జ్ఞానపరమైన ప్రధాన్యత కలిగి వున్న మియాఁ నజీర్ హుసేన్‌కు సంకేతము చూపుటకు ఆహ్వానము పంపిరి.

ఇదే విధంగా జమాఅత్ సభ్యులనుద్దేశించి ప్రతి సంవత్సరం కనీసం మూడు రోజులు జల్సకు హాజరు కావాలని ఆహ్వానము పంపిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అనుమతితో ఈ అద్భుత రచనను తెలుగులో ముద్రిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ దీనిని అనువదించగా గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ రివ్యూ కమిటి అధ్యక్షులు, తెలుగు వార పత్రిక బదర్ ఉప సంపాదకులు గౌ॥ ముహమ్మద్ అక్బర్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఇందుకు సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా గొప్ప ప్రతిఫలము నొసంగు గాక! ఇది సత్యాన్వేషులందరికి ఆధ్యాత్మిక ప్రయోజనం కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*

*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాం

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశము, పంజాబ్ రాష్ట్రము, జిల్లా గుర్దాస్‌పూర్‌లోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున ఇస్లాం దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యే వారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనాలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచంలో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకాలను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరాలు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తకు మధ్య సంబంధమేర్పరచు అర్హత గల ధర్మము ఇస్లాం మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు (అ) తెలిపారు.

చిన్నతనము నుండే వారు (అ) సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణాలలో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు

పొందిన ప్రపంచ ముజద్దిద్ (సంస్కర్త వాగ్దత్త) తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో వారు (అ) ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించుకున్నారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటములోని 216 కంటే అధిక దేశాలలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు అలైహిస్సలాం పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు అహ్మదియ్య సంస్థలో ఖిలాఫత్ (ఉత్తరాధి కాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నారు.

# పుస్తక పరిచయం

# ఆకాశ తీర్పు

## (హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

మియాఁ నజీర్ హుసేన్ గారు మరియు వారి శిష్యుడు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారితో పాటు మరికొందరు ఢిల్లీ ఉలమాలు మసీహ్ (అ) జీవన్మరణ అంశము గురించి చర్చించుటకు నిరాకరించిరి. చర్చ నుండి తప్పించుకొనుటకు మియాఁ నజీర్ హుసేన్ గారు పదే పదే వారు అహ్లెహిస్సలాం అవిశ్వాసులు, ముస్లిములు కారనే సాకును ప్రవేశ పెట్టారు. అందుకే వారు (అ) 1891వ సం॥ డిసంబర్ నెలలో రిసాలా "ఆస్మానీ ఫైస్లా" (పత్రిక ఆకాశ తీర్పు) ను రచించారు. ఇందులో ప్రత్యేకంగా మియాఁ నజీర్ హుసేన్ గారికి లిఖితపూర్వక చర్చకు ఆహ్వానము పంపిరి. అలాగే ఇట్లు సూచించిరి. వారు లాహోర్ వచ్చినచో వారి ప్రయాణ ఖర్చులు నేను చెల్లిస్తాను. లేనిచో ఢిల్లీలో కూర్చొని సత్య విజయం కొరకు లిఖిత పూర్వక చర్చకు సిద్ధం కావలెను. మియాఁ గారు ఉలమాల నాయకులైనందున వారితో చర్చించుటను నేను అనివార్యంగా భావిస్తున్నాను. వారు ప్రజల దృష్టిలో అందరికంటే గొప్ప జ్ఞానిగా చెలామణి అవుతున్నారు. భారత దేశ ఉలమాలలో పునాదిగా ఉన్నారు. పునాది పడిపోయినచో శాఖలన్ని వాటంతట అవే పడిపోవుననుటలో అనుమానం లేదు. నేను విశ్వాసిని, ముస్లిం అని ప్రకటన చేసినను వారు పట్టించుకోలేదు. కనుక పవిత్ర ఖుర్ఆన్‌లో, హదీసులలో సంపూర్ణ విశ్వాసి గురించి తెలుపబడిన

లక్షణాలు వ్యక్తమగు విషయంలో మౌల్వీ నజీర్ హుసేన్ గారు వారి జమాఅత్ సభ్యులు బటాల్వీ మొదలగు వారు నాతో పోటీ పడండి. కాని వీరిలో ఏ ఒక్కరు కూడ ముందడుగు వేసి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో పోటీ పడుటకు ఎవరు సాహసించలేదు.

ٹائیٹل بار اوّل

جاء الحق وزهق الباطل ان الباطل كان زهوقا

محمد رسول الله والذين معه اشداء على الكفار رحماء بينهم

## هٰذَا الَّذِيْ كُنْتُمْ بِهٖ تَسْتَعْجِلُوْنَ

(یہ وہی ہے جس کے لئے تم جلدی کرتے تھے)

میاں نذیر حسین صاحب دہلوی اور اُن کے شاگرد بٹالوی کو جو مؤلف رسالہ ہذا صاحب کتب ازالہ اوہام و توضیح مرام

کو کافر اور دجال اور کذاب اور ملحد اور بے ایمان اور ملعون اور دور از رحمت رحمٰن ٹھہراتے ہیں اور

ایسا ہی اُن کے تمام ہمخیالوں مولویوں صوفیوں پیرزادوں فقیروں سجادہ نشینوں

کو آسمانی فیصلہ کی طرف دعوت اور نیز اُن کے گذشتہ مباحثات کی کیفیت

والحمد للہ والمنّۃ کہ یہ رسالہ مسمّٰی

# آسمانی فیصلہ

مطبع ریاض ہند امرتسر میں چھپا

ایک ہزار جلد فی سبیل اللہ تقسیم کی گئی ہے

(ఉర్దు ప్రథమ టైటిల్ అనువాదము)

مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ؕ وَالَّذِيْنَ مَعَهٗۤ اَشِدَّآءُ عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ

ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. వారి వెంట నున్న వారు అవిశ్వాసుల మిక్కిలి ప్రాతికూల్యము కలిగిన వారు. కాని పరస్పరము ఒకరి తో నొకరు ప్రేమానురాగాలు ప్రదర్శింతురు.

جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ؕ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا

"సత్యము ప్రత్యక్షమయ్యెను. అసత్యము పలాయనమయ్యెను. అసత్యము పలాయనమగుటకే ఉండును".

هٰذَا الَّذِىْ كُنْتُمْ بِهٖ تَسْتَعْجِلُوْنَ

మీరు తొందరజేయునదే ఇది (శిక్ష).

మియాం నజీర్ హుసేన్ గారు ఢిల్లీ, వారి శిష్యుడు బటాల్వీ గారు ఇజాలా ఔహామ్, తౌజీహ్ మరామ్ రచయిత అయిన నన్ను తిరస్కృతుడు, దజ్జాల్, అసత్యుడు, నాస్తికిడు, అవిశ్వాసుడు, దయామయుని దయా కాంతి నుండి దూరమైన వ్యక్తి అని ప్రకటించిరి. కావుని వారితో పాటు వారితో ఏకీభవిస్తున్న మౌల్వీలు, సూఫీలు, సన్యాసులు, పీఠాధిపతులకు ఆకాశ తీర్పు వైపు ఆహ్వానము, వారి మాజీ చర్చల పరిస్థితి అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ క్రింది పత్రికలో ప్రచురించబడుతుంది.

# ఆకాశ తీర్పు

రియాజ్ హింద్ ప్రెస్ అమృత్సర్‌లో ముద్రించబడెను

సత్యాన్వేషులకు వెయ్యి ప్రతులు ఉచితంగా అందించబడెను

يٰحَسْرَةً عَلَى الْعِبَادِ ۚ مَا يَاْتِيْهِمْ مِّنْ رَّسُوْلٍ اِلَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ

వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా చూస్తూ (పరిహసించుచుందురు) (నిరాకరించు) దాసులపై విచారము.

فَقَدْ كَذَّبُوْا بِالْحَقِّ لَمَّا جَآءَهُمْ ؕ فَسَوْفَ يَاْتِيْهِمْ اَنْۢبٰٓؤُا مَا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ

కావున వారి వద్దకు సంపూర్ణ, సత్యమైన (ఖుర్‌ఆన్) వచ్చినపుడు కూడ వారు తిరస్కరించిరి. దీనికి ఫలితంగా వారు పరిహసించు విషయాలను గురించి త్వరలో సంభవించు వార్తలు వారికి అందుతూ పోవును.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡم
لَنۡ یَّجۡعَلَ اللّٰہُ لِلۡکٰفِرِیۡنَ عَلَی الۡمُؤۡمِنِیۡنَ سَبِیۡلًا
అనగా: అల్లాహ్ విశ్వాసులకు విరుద్ధంగా అవిశ్వాసులకు విజయావకాశాలను కల్పించడు.

اے خداوند رہنمائے جہان صادقاں را زِ کاذبانِ بُرہان
آتش افتاد درجہان ز فساد الغیاث اے مغیث عالمیان

(1) ప్రపంచానికి సన్మార్గము ప్రసాదించు ఓ యజమాని! సత్యమూర్తులను అసత్యుల బందీ నుండి రక్షించుము.
(2) పీడనము వలన ప్రపంచము దహనమవుతుంది. ప్రపంచీకుల సంరక్షకుడా! సహాయానికి త్వరగా చేరుకొనుము.

# మియాఁ నజీర్ హుసేన్ అసత్య ఫత్వా వాస్తవికత, వారిని కల్పిత విజయ యదార్థ గాథ మరియు వారికి, వారితో ఏకీభవిస్తున్న ప్రజలకు ఆకాశ తీర్పు వైపు ఆహ్వానము

ఢిల్లీ వాస్తవ్యులైన మియాఁ నజీర్ హుసేన్ గారు! మీరు కూడ అవిశ్వాస తీర్పులతో సురక్షితంగా లేరు. వాస్తవానికి ప్రప్రథమ అవిశ్వాసిగా వారే నిలిచిరి. అయినను ఎంత ఉత్సాహముతో సత్యమూర్తులు ఇతరులను ముస్లిములుగా మార్చాలని భావిస్తారో అంతే ఉత్సాహముతో వీరు ఇతరులను అవిశ్వాసులుగా మార్చుటకు సంకల్పిస్తున్నారు. ఒక ముస్లింలో

అవిశ్వాసిగా ఒక్క గుర్తు కూడ లభించకున్నను అనవసరంగా అతణ్ణి అవిశ్వాసిగా నిర్ణయించుటకు వీరెంతో కోరుకుంటారు. వారి ప్రియమైన శిష్యవు నాయకులుగా చలామణి అవుతున్న మియాఁ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ కూడ వారి అడుగుజాడలలోనే నడుస్తున్నారు. ఈ నాయకుడు తమ ఉపాధ్యాయుని కంటే కొంచెం ఎక్కువగానే అవిశ్వాస తీర్పు వెల్లడించుటలో అధిక ఉత్సాహము కలిగి వున్నారు. 99 విశ్వాస లక్షణాలు ఉన్నను ఏదో ఒక విశ్వాస లక్షణము వీరి తెలివి తక్కువ వలన అర్థము కానిచో అటువంటి వ్యక్తిని అవిశ్వాసిగా నిర్ణయించుటయే మంచిదని ఈ ఇరువురు ఉపాధ్యాయులు, శిష్యవులు నమ్ముతున్నట్లు తెలుస్తుంది. కావున ఈ విధేయునితో (నాతో) కూడ ఈ వ్యక్తులు ఇలాగే వ్యవహరించారు. నేను ఎంత త్యాగస్ఫూర్తిగల ఇస్లాం సేవకున్నో, ఎంత వరకు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైభవములను ప్రచారము చేయు ఆసక్తి కలిగి ఉన్నానో నా రచనలు బరాహీనె అహ్మదియ్య, సుర్మ చష్మ్ ఆరియా మొదలగు వాటిని శ్రద్ధగా చదవిన వ్యక్తికి స్పష్టంగా తెలిసిపోవును. అయినను మియాఁ నజీర్ హుసేన్ గారు అతని శిష్యుడు బటాల్వీ గారు నన్ను అవిశ్వాసిగా తీర్మాణించనంతవరకు సహనము పాటించలేదు. మియాఁ నజీర్ హుసేన్ గారి పరిస్థితి చాలా విచారించదగ్గది. ఇంతటి వృద్ధాప్యములో వుండి అనగా సమాధిలో ఒక కాలు జాపి తమ అంతము గురించి చింతించ లేదు. నన్ను అవిశ్వాసిగా తీర్మాణించుటకు నిజాయితి, దైవభీతిని పూర్తిగా కోల్పోయారు. మరణించుటకు సిద్ధంగా ఉన్నను తమ దుష్టాంతరమును ప్రదర్శించారు. దైవ భక్తులు, సత్యమూర్తులు, దైవదాసులైన ఉలమాల బాధ్యత ఏమనగా ఒకరిని అవిశ్వాసిగా ప్రకటించుటకు నిజమైన, నిశ్చయమైన, గట్టి కారణములు కనిపించనంత వరకు, ఆ వ్యక్తి వాటిని స్పష్టంగా అంగీకరించి, నిరాకరించనంత వరకు అటువంటి వ్యక్తిని అవిశ్వాసిగా ప్రకటించుటకు తొందర పడకూడదు.

కావున మియాఁ నజీర్ హుసేన్ ఇదే మార్గమును అనుసరించారో లేక మరో మార్గమున నడిచినారో గమనించవలెను. నిస్సందేహంగా మియాఁ నజీర్ హుసేన్ దైవభీతి, నీతి మార్గమును పూర్తిగా విస్మరించారు. నేను ఢిల్లీలో మూడు కరపత్రములను విడుదల చేశాను. నేను నా కరపత్రాల లో పదే పదే ఇట్లు ప్రకటించి ఉంటిని. నేను ముస్లింను, ఇస్లాం పట్ల విశ్వాసం కలిగి వున్నాను. విమర్శకుల స్వంత అవగాహన లోపము తప్ప నా రచనలో గాని ప్రసంగములో గాని ఇస్లాంకు విరుద్ధమైన ఎలాంటి అంశం లేదని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి సందేశము పంపించాను. నేను ఇస్లాం విశ్వాసములన్నిటిని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నాను. ఇస్లాంకు విరుద్ధమైన విశ్వాసమును ద్వేషిస్తాను. కాని ఈ హజ్రత్ మియాఁ గారు నా విషయములను ఏ మాత్రం పట్టించుకోలేదు. ఎలాంటి పరిశోధన, విశ్లేషణ చేయకుండానే నన్ను అవిశ్వాసిగా ప్రకటించెను. నా ద్వారా పదే పదే أَنَا مُؤْمِن أَنَا مُؤْمِن (నేను విశ్వాసిని, నేను విశ్వాసిని) అనే స్పష్టమైన అంగీకారములను విన్న తర్వాత కూడ لَسْتَ مُؤْمِنًا (నువ్వు అవిశ్వాసివి) అని నిర్ణయించెను. పదే పదే తన రచనలు, ప్రసంగములలో, తమ శిష్యువుల కరపత్రములలో నన్ను అవిశ్వాసి, ధర్మహీనుడు, దజ్జాల్ అని ప్రకటించిరి. బహిరంగంగా నేను అవిశ్వాసి, అల్లాహ్ అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరమైనానని ప్రచారము చేసిరి. ఇలా మియాఁ గారి ఈ దుష్ప్రచారము వలన సామాన్య ప్రజలలో ఒక ఘోర తుఫాను వచ్చెను. భారత దేశ, పంజాబ్ ప్రజలు ఒక తీవ్రమైన కుట్రకు బలైరి. ఢిల్లీ వాసులైతే ప్రత్యేకంగా మియాఁ గారి ఈ నిప్పు రవ్వ వలన ఆగ్రహముతో మండి పోతున్నారు. ఢిల్లీలో సుమారు 60 లేదా 70 వేల మంది ముస్లిములు వుండవచ్చును. కాని నన్ను దూషించని, శపించని, అవమానించని లేదా ఇందులో పాల్గొనని ఒక్క వ్యక్తి కూడ లేడని నేను భావిస్తున్నాను. ఈ చర్యలన్ని మియాఁ గారి

పనుల ఫలితమే. దీనిని వారు తమ జీవిత చివరి రోజులలో తమ దుష్ఫలితము కొరకు సమకూర్చుకొనెను. నిశ్చయంగా వారు నిజమైన సాక్ష్యమును దాచి పెట్టి నేను అవిశ్వాసి, శాపగ్రహీతుడనని, ఇస్లాం ధర్మము నుండి బహిష్కరించబడెనని లక్షలాది ప్రజల హృదయములలో అభిప్రాయమును గట్టిగా కల్పించెను. నేను ఢిల్లీలోనే ఉన్నప్పుడు నగరములో అవిశ్వాస ఫత్వాల అల్లరి అధికమైన విషయమును చూసి మియాఁ గారినుద్ధేశించి ఒక ప్రత్యేక కరపత్రమును ముద్రించితిని. నేను అవిశ్వాసిని కాదని ఎంతో వినయము, వినమ్రతతో పలు ఉత్తరములు కూడ వ్రాసినాను. నేను ముస్లిం అని, అహ్లె సున్నత్ వల్ జమాఅత్ విశ్వసిస్తున్న విశ్వాసములన్నిటిని విశ్వసిస్తున్నాను, కలిమా తయ్యిబహ్

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰه

(లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్)

ను నమ్ముతాను, ఖిబ్లా వైపు నమాజ్ చదువుతున్నాను, నేను ప్రవక్తుత్వ ప్రకటనదారుణ్ణి కాదు, ఇలా ప్రకటన చేసిన వ్యక్తిని ఇస్లాం భ్రష్టుడని నమ్ముతానని అల్లాహ్ తఆలాకు తెలుసు. నేను దేవదూతలను తిరస్కరించడం లేదని కూడ నేను వ్రాశాను. శాసనములో నమ్మినట్లే నేను దేవదూతలను నమ్ముతాను. నేను లైలతుల్ ఖద్ర్‌ను నిరాకరించనని కూడ చెప్పాను. పవిత్ర ఖుర్‌ఆన్, హదీసులలో ప్రస్తావించబడిన లైలతుల్ ఖద్ర్‌ను విశ్వసిస్తాను. ఇలాగే జిబ్రాయిల్‌ని, ప్రవక్తుత్వ సువార్తవాణిని నమ్ముతాను, తిరస్కరించనని కూడ నేను వ్యక్తపరిచాను. ఇంకా ప్రళయ దినము, పరలోకమును నిరాకరించను, నా దేవుని పరిపూర్ణ వైభవములు, సంపూర్ణ శక్తులు, అతని సంకేతములలో బుద్ధిహీనులైన ప్రకృతి ప్రేమికుల తరహాలో నేను ఎలాంటి అనుమానము కలిగి లేను. ఇలాగే తెలివి తక్కువ పనితో మహిమలను కూడ నేను విస్మరించను. అనేక సార్లు నేను బహిరంగ సభలలో ఇట్లు వ్యక్తపరచినాను. అల్లాహ్ తఆలా అంతులేని శక్తులపై

నాకు నమ్మకమున్నది. నా దృష్టిలో నిశ్చయముగా దైవ శక్తిని అంతులేనిది గానే నమ్ముట అనివార్యము. అల్లాహ్ తఆలాను అతణ్ణి ఏదేని విషయము లో అసమర్థుడని నమ్మినచో అతడు దేవుడిగా వుండలేడు. నవూజుబిల్లాహ్ ఒక వేల అతడు ఇలాగే బలహీనుడైనచో అతణ్ణి నమ్మినవారు బ్రతికుండ గానే చనిపోయారు, వారి ఆశలన్నియు మట్టిలో కలిసిపోయాయి. నిస్సదేహంగా అతనికి అసాధ్యమైన విషయము ఏదియును లేదు. అల్లాహ్ తఆలా వైభవము, పవిత్రతకు తగ్గట్టు అతని సంపూర్ణ లక్షణములు, అతని సత్యమైన వాగ్దానములు కూడ ఉండవలెను. నేను ఈ అంగీకారము లన్నిటిని నమ్ముతానని స్పష్టంగా చెప్పినను మియాఁ గారు నీపై అవిశ్వాస ఫత్వా స్పష్టంగా జారీ చేయబడినదని, మేము నిన్ను అవిశ్వాసునిగా నమ్ముతున్నామని వ్రాసిరి. ఇంతే కాక 1891 అక్టోబర్ 21వ తేదీన చర్చ జరుగునని నిర్ణయించబడెను. అంతకు ముందే కరపత్రములు ముద్రించ బడెను. నువ్వు అవిశ్వాసివని, మొదట నువ్వు నీ విశ్వాసమును ఇస్లాం ప్రకారమున్నట్లు నిరూపించుకొనుము, అనంతరం చర్చకు దిగుమని పదే పదే మియాఁ గారి తరపున సాకులు తెలుపబడెను. అప్పుడు కూడ పూర్తి గౌరవముతో నేను అవిశ్వాసిని కాదని, ముస్లిములకు వైభవోపే తుడైన అల్లాహ్ తఆలా విశ్వాసములుగా నిర్ణయించిన విషయములన్నిటిని నమ్ముతానని తెలియ జేశాను. ఇందుకు 1891 అక్టోబర్ 23వ తేదీ నాటి కరపత్రమును చూడవచ్చును. ఆయా విశ్వాసాలన్నిటిని నమ్ముతానని నేను నా స్వహస్తముతో ఒక పత్రము వ్రాసిచ్చాను. కాని విచారమేమనగా మియాఁ గారు నన్ను అవిశ్వాసిగానే పరిగణించిరి, వ్రాసిరి. ఇతడు అవిశ్వాసుడు, ఇతనితో ఎలా చర్చించాలనే ఏకైక సాకుతో వారు నాతో మసీహ్ జీవన్మరణము విషయములో నాతో చర్చించలేదు. వారిలో ఇసుమంతనైనా దైవభీతి వున్నచో ఇస్లాం విశ్వాసములు, నేను ముస్లిం అని నా తరపున కరపత్రములు జారీ చేసినప్పుడు వెంటనే అవిశ్వాస

ఫత్వాలను విడిచి పెట్టేవారు. ఎలాగైతే వేలాది ప్రజలలో అవిశ్వాస ఫత్వాల ను వ్యాపింపజేశారో అలాగే బహిరంగ సభలలో తమ తప్పును అంగీకరించి నా ఇస్లాం గురించి స్పష్టంగా సాక్ష్యమిస్తు తమ కొరకు అల్లాహ్ తఆలా దృష్టిలో ఒక సాకును కల్పించుకొనే బదులు వారెన్నడు ఇలా చేయలేదు. నేను ఢిల్లీలో ఉన్నంత వరకు నా గురించి చెప్పలేని పదాలను తమ నోటి నుండి వెల్లడించారు, అవిశ్వాస ఫత్వాను వీడలేదు. వారు ఈ అనుచిత పద్ధతిని విడిచి పెట్టాలని, తమ నోటిని అదుపులో పెట్టుకోవాలని శతవిధాలా కృషి చేశాను. కాని నా గురించి వారు కాఫిర్, కాఫిర్ (అవిశ్వాసి) అనడం వారి నోటికి ఎంతగా అలవాటై పోయినదనగా వారు దానిని విడిచి పెట్టలేక పోయారు. పాపపు పనులను చేయుటకు ఆజ్ఞాపించు ఆత్మ వారి హృదయమును ఆవహించుకొనెను. ఎందుకనగా వారికి అల్లాహ్ తఆలా పట్ల ఏమాత్రము భయము లేకుండెను. ఓ వివేకవంతులారా! మీరే ఈ విషయమును గ్రహించండి. నేను వారి అవిశ్వాస ఫత్వా (తీర్పు)ను ఎక్కువ పొడిగించదలచుకోలేదు. ప్రతి ఒక్క వ్యక్తి తన మాటలు, చేతల గురించి ప్రశ్నించబడును. వారి కర్మలు వారికి, నా కర్మలు నాకు చెందును. కాని అసత్య ఆరోపణలు, అవిశ్వాస విషయాల వైపు వారు దృష్టి సారించి నందుకు విచారము. అసలు చర్చించవలసిన, వివాదాస్పద విషయము అనగా మసీహ్ అలైహిస్సలాం మరణము వైపు వారు ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. నేను మరేవిషయము లో మీకు వ్యతిరేకంగా లేనని, హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం శారీరకంగా బ్రతికి వున్నారనే విషయమును మీరు నమ్ముతున్నట్లు నేను నమ్మడం లేదని మాత్రమే చాలా సార్లు వారికి వ్రాసి పంపాను. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం మరణించారని, మృతులలో వారు చేరిపోయారని విశ్వాస పరంగా, నమ్మకంగా నాకు తెలుసు. వారి మృతి చెందారని నేను నమ్ముతున్నాను. నేనెందుకు నమ్మినాననగా నా యజమాని, నా దేవుడు తన ప్రియమైన గ్రంథము పవిత్ర ఖుర్ఆన్‌లో

వారిని మృతుల వరుసలో చేర్చెను. వారి మహిమాన్విత జీవితము గురించి, వారు మరల అవతరించే విషయమును మొత్తం ఖుర్‌ఆన్‌లో ఒక్కసారి కూడ ప్రస్తావించలేదు. వారు మృతి చెందారని వెల్లడించిన తర్వాత మౌనము దాల్చెను. కావున వారు ఈ శరీరముతో సహా బ్రతికి వున్నారని, మరల ఏదో కాలములో ప్రపంచము నందు అవతరిస్తారని నేను నాకందని దైవవాణితో మాత్రమే అబద్ధమైనదిగా భావించక గట్టి, నమ్మకమైన, ఖచ్ఛితమైన పవిత్ర ఖుర్‌ఆన్ నిదర్శనముల ఆధారంగా ఈ అంశమును తప్పుగా, అసత్యముగా భావిస్తున్నాను. నేను వ్రాసిన ఈ విషయము అవిశ్వాస మాట లేదా అబద్ధమైనచో ఈ విషయములో నాతో చర్చించుటకు రండి. అందులో మీరు హజ్రత్ ఈసా అలైహిస్సలాం శారీరకంగా ఇంకా బ్రతికే ఉన్నారని ఖుర్‌ఆన్, హదీస్‌తో నిరూపించినచో నేను నా ఈ మాటను ఉపసంహరించు కోవడమే కాకుండా ఈ అంశమును వ్రాసిన పుస్తకములన్నిటిని కాల్చి వేయుదును. చర్చకు దిగలేనిచో కనీసం ఈ విధంగా ప్రమాణమే చేయుము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మసీహ్ మరణ ప్రస్తావన ఏ విధంగాను లేదు. వాస్తవానికి మసీహ్ బ్రతికున్నారని గలదు. వరుసగా కథకుల ద్వారా కొనసాగుతున్న ఏదో ఒక సరియైన హదీస్‌లో تَوَفِّىْ (మరణమిచ్చుట)కు విరుద్ధంగా విశ్లేషణ చేసి మసీహ్ శారీరకంగా బ్రతికున్నారని సాక్ష్యమిచ్చిరి. మీరు అసత్య ప్రమాణము చేసినట్లు అల్లాహ్ తఆలా తరపున ఏదేని సంకేతము వెలువడినచో అనగా మీరు ఏదో పెద్ద శిక్షకు గురికానిచో తక్షణమే నేను మీ చేతిలో పశ్చాత్తాపము వ్యక్తపరిచెదను. కాని విచారమేమనగా పదే పదే మియాఁ గారితో ఈ విధంగా మనవి చేసినను వారు ఇటు చర్చకు దిగలేదు అటు ప్రమాణము చేయలేదు. కాఫిర్ అనే ప్రకటన చేయడం మానేయలేదు. వెనుకడుగు వేస్తున్న ఈ అవమానమును ప్రజల నుండి దాచి పెట్టుకొనుటకు అసత్య కరపత్రములను ముద్రించిరి. చివరి వరకు నన్ను పదే పదే చర్చకు

పిలిచినను నేను సిద్ధము కాలేదని, తాను ప్రమాణము చేయుటకు సిద్ధంగా ఉన్నను నేను వారితో భయపడి పోటీకి ముందుకు రాలేదని వాటిలో వ్రాసుకొనిరి. మియాఁ గారు, పెద్ద నాయకులు (షేఖుల్ కుల్) అని పిలిపించుకొని ఇంత పెద్ద అబద్ధము! వారి గురించి నేను عَلَى الْكَذِبِيْنَ అనగా అసత్యులపై అల్లాహ్ శాపము పడునని ఎలా అనగలను, అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక!

శ్రోతలారా! ఏమాత్రం విశ్వాస కాంతి కలిగిఉన్నను నిశ్చయముగా అర్థము చేసుకోండి! ఈ మాటలన్ని మియాఁ గారి, వారి శిష్యుల పచ్చి ఆరోపణలు, కేవలం నోటి మాటలే. మియాఁ గారు నాతో మసీహ్ మరణము గురించి చర్చించవలెనని నా ద్వారా పదే పదే కరపత్రములు ముద్రించబడెను. ఇదే పని కొరకు నేను ఖర్చులు భరించి, సమయము వెచ్చించి ఒక నెల మొత్తం ఢిల్లీలో విడిది చేసితిని. వాస్తవంగా ఒక వేల మియాఁ గారు సదుద్దేశముతో చర్చకు సిద్ధంగా ఉన్నచో నేనెందుకు వారితో చర్చించకపోయే వాడినో ఒక బుద్ధిమంతుడు గమనించవలెను. సత్యమునకు ఎన్నడు నష్టము కలుగదనే సామెత అందరికి తెలిసినదే. కావున నేను ఇంతకు ముందు ఉన్నట్లే నేడు సైతం మసీహ్ మరణ అంశము గురించి చర్చించుటకు సిద్ధంగా ఉన్నాను. ఒక వేల మియాఁ గారు లాహోర్‌కు వచ్చేందుకు అంగీకరించినచో వారి ప్రయాణ ఖర్చులు చెల్లించుటకు నేను సిద్ధంగా వున్నాను. వారు లిఖిత పూర్వకంగా తెలిపినచో ప్రయాణ ఖర్చులు ముందస్తుగా చెల్లించగలను. ఇక మీదట చర్చకు ఢిల్లీకి వెళ్ళే ఆలోచన నాకు లేదు. ఎందుకనగా ఢిల్లీ వాసుల అల్లరిని నేను అనుభవించాను, వారి కుట్రపూరిత, చిల్లర మాటలను విన్నాను.

وَلَا يُلْدَغُ الْمُؤْمِنُ مِنْ جُحْرٍ وَّاحِدٍ مَّرَّتَيْنِ

(సహీ ముస్లిం-కితాబుజ్జుహ్‌ద్ వర్రఖాయిఖ్ హదీస్ నం.7498) అనగా విశ్వాసి ఒకే రంధ్రము నుండి రెండు సార్లు కాటేయబడదు. మసీహ్

మరణ చర్చ నుండి నేను తప్పుకున్నచో దైవ మార్గము నుండి నిలువరించి నందుకు నాపై అల్లాహ్ తఆలా వేలాది శాపములు పడుగాక! షేఖుల్ కుల్ గారు తప్పుకున్నచో వారిపై ఇందులోని సగం పడుగాక! వారు హాజరు కాలేనిచో వారు కూర్చున్న చోట నుండే లిఖిత పూర్వకంగా సత్య ప్రకటన కొరకు నాతో చర్చించగలరు. సారాంశమేమనగా అన్ని రకాలుగా నేను సిద్ధంగా వున్నాను. మియాఁ గారి సరియైన సమాధానము కొరకు నిరీక్షిస్తున్నాను. నేను అమితాసక్తితో మియాఁ గారి వైపు ఎందుకు దృష్టి సారిస్తున్నాననగా ప్రజల దృష్టిలో మియాఁ గారు ఉత్తమ జ్ఞానులు. భారత దేశ ఉలమాలలో వారు మూలముగా ఉన్నారు. మూలము కోసివేయబడిన చో శాఖలన్నియు వాటంతట అవే పడిపోతాయనుటలో సందేహం లేదు. కావున నేను మూలము వైపు దృష్టి సారించవలెను. తద్వారా శాఖల పని సులభంగా అంతమగును. షేఖుల్ కుల్ గారి వద్ద మసీహ్ అలైహిస్సలాం భౌతికంగా జీవించి వున్నట్లు ఖచ్చితమైన ఎన్ని నిదర్శనములున్నాయో ఈ చర్చ ద్వారా ప్రజలకు స్పష్టంగా తెలిసిపోవును. ఎందుకనగా వారు ఈ నిదర్శనముల పేరిట అమాయక ప్రజలను తీవ్రంగా తప్పుదారి పట్టించారు. వారెన్నడు చర్చకు రారనే భవిష్యవాణిని కూడ గుర్తుంచుకోండి. చర్చించినచో ఎంతటి అవమానమును ఎదుర్కొందురన గా ఎవరికి ముఖము చూపించలేరు. కొన్ని రోజుల జీవితపు కోరికలు, గౌరవమును ఆశించి సత్యమును దాచిపెట్టినందుకు, సత్యమును వీడి అతస్యమును ఆదరించినందుకు వారిపై నాకు విచారము కలుగుతుంది. పవిత్ర ఖుర్ఆన్, సరియైన, ఉత్తమ హదీస్‌ల ద్వారా మసీహ్ అలైహిస్సలాం మృతి చెందారని స్పష్టంగా నిరూపితమైన విషయము వారికి మంచిగా తెలుసు. కాని పూర్తిగా మోసము, అవినీతి మార్గమును అనుసరిస్తు వారీ సాక్ష్యమును తెలుపకుండా ఉద్దేశపూర్వకంగా వెనుకడుగు వేశారు. వారు సత్యమునకు బద్ధ శత్రువుగా మారి కేవలం అబద్ధమాడుతు మరియమ్మ

కుమారుడు యేసు క్రీస్తు భౌతికంగా ఆకాశమునకు లేపబడ్డారని పవిత్ర ఖుర్‌ఆన్‌లో వ్రాసి వున్నదని, పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడా వారి మరణ విషయము ప్రస్తావించబడలేదనే విషయుమను ప్రజలలో వ్యాపింపచేశారు. వాస్తవానికి వారు సన్మార్గములో లేరని, దైవ గ్రంథమునకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని వారి మనసుకు తెలిసినందున వారు సదుద్ధేశముతో చర్చించుటకు ముందుకు రాలేదు. పనికిమాలిన నియమాలతో ఈ సంక్షిప్త, స్పష్టమైన పద్ధతి గల మరణ చర్చను దాటవేసిరి. మరియమ్మ కుమారుడు యేసు క్రీస్తు మృతి చెందాడని సర్వశక్తి మంతుడైన అల్లాహ్ ప్రకటించినను మియాఁ నజీర్ హుసేన్ లేదు లేదు అతడు భౌతికంగా ఆకాశమునకు లేపబడ్డారని వాదించుట ఎంతటి దురదృష్టకరమైన అంశం. ఓ నజీర్ హుసేన్! ఆహా! ఎంత చక్కగా నువ్వు ఖుర్‌ఆన్‌ను అనుసరించావు! ఆశ్చర్యమేమనగా ఆకాశమునకు లేపబడ్డారని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడా ప్రస్తావన లేనే లేదు. కాని మృత్యువు ప్రసాదించిన తర్వాత తన వైపు లేపుకున్నట్లు ప్రస్తావన గలదు. మృతి చెందిన పుణ్యవంతులందరికి స్పష్టంగా

ارْجِعِيٓ إِلَىٰ رَبِّكِ (అల్ ఫజ్ర్:29)

అనగా దేవుని వైపు తిరిగి రమ్ము అనే బిరుదు ప్రసాదించబడెను. నిశ్చయంగా మొదటి మరణము తప్పనిసరైన ఇదే దేవుని వైపు లేపబడుట, దేవుని వైపు తిరిగి వెళ్లుట హజ్రత్ మసీహ్‌కు లభించినది. رفع الی السماء అనగా ఆకాశము వైపు లేపబడుట కంటే رفع الی الله అనగా దేవుని వైపు లేపబడు స్థాయి చాలా గొప్పది. విచారము! ఈ ప్రజలు ఏ విధంగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను తమ వీపు వెనుక పడ వేశారు. దాని గౌరవము వీరి హృదయముల నుండి ఒక్కసారిగా మాయమైనది. దేవుని పవిత్ర ఖుర్‌ఆన్ బదులుగా నిరర్థక గీతను వీరు ప్రేమించసాగిరి. పుస్తకములు నిండి వున్నాయి. కాని నిజమైన వివేకమును అల్లాహ్ తఆలా లాక్కొనెను.

విజయము, ఓటమి అనే భావన నీతి, విశ్వాసమును అణుగదొక్కెను. సత్యమును స్వీకరించకుండా గర్వము, అహంకారము అడ్డుపడెను. మియాఁ నజీర్ హుసేన్, వారి శిష్యులు ఒక అసలు సంఘటనకు విరుద్ధంగా మూలాంశమును దాచిపట్టి అసత్య విజయమును వ్యాపింప చేసినందుకు నాకు ఇసుమంత బాధ కూడ కలుగలేదు. ఈ విషయము నాకు బాధాకరమైనది కాదు. ఎందుకనగా మియాఁ గారు యదార్థముగా ఘోర అవమానముతో ఓటమి, అపజయము చెందారనేది సత్యము. ఎంతగా పడిపోయారనగా ఇకముందెన్నడు నిలబడ లేరు. తుదకు ఇదే ఓటమితో వారు ఈ ప్రపంచమును విడిచి పోవుదురు. ప్రజల శాపమును దాచిపెట్టుకొనుటకు వారొక కల్పిత విజయ దృశ్యమును కొన్ని నిమిషముల కొరకు తమ కళ్ల ముందు ఊహించుకొని తమను తాము సంతోషపెట్టు కున్నచో నేనెందుకు తప్పుగా భావించాలి. దయా గుణముతో చూసినచో ఇది వారి హక్కు. ఎందుకనగా నాకు పోటీగా వారు స్పష్టమైన ఓటమి చెంది చాలా బాధ, ఆగ్రహానికి గురయ్యారు. తమ జీవిత చివరి వయసులో వారికి పశ్చాత్తాపం, సిగ్గుతో కూడిన తీవ్ర బాధ కలిగినది. ఈ బాధను కొంచెం తగ్గించుకొనుటకు వాస్తవ విరుద్ధ విజయ ఢంకా మోగించనిచో ఈ వృద్ధాప్యములో బలహీన గుండె ఈ బాధను ఎలా భరించగలదు. అందుకే వారు ప్రాణమును రక్షించుకొనుటకు అనివార్యముగా ఇంత పెద్ద అబద్ధమాడుటను ధర్మబద్ధంగా భావించిరి. అసలు సత్యమైన విషయమును తెలిపి వారి కుట్రపూరిత ఆనందమును మటుమాయం చేయవలసిన అవసరం నాకు కూడ లేకుండెను. ఎందుకనగా విజయము, ఓటములపై దృష్టి కేంద్రీకరించుట ఒక పిచ్చి పని. సత్య ప్రేమికులు సత్యమునే కోరుకుంటారు. అది సత్య రూపములో లభించినను ఓటమి రూపములో లభించినను లెక్క చేయరు. కాని ఇటువంటి తప్పుడు, వ్యతిరేక వ్రాతలకు మోసపోయి, సత్య విరుద్ధ సంఘటన వ్యాపించడంతో

ప్రభావితులై ఆయా వ్రాతలను సరియైన, గౌరవప్రదమైనవిగా అర్థము చేసుకొని, వాటి దుష్ట ప్రభావము వలన ప్రజల ధర్మమునకు తీవ్ర నష్టము కలుగుతుంది. అందుకే అసలు వాస్తవమును బహిర్గతపరచుట నాపై ధర్మబద్ధంగా అనివార్యమైనది. దీనిని తప్పనిసరిగా చెల్లించవలసి వుండెను. కాని మియాఁ గారి వృద్ధాప్య వయసులో వారి బాధను నేను మరల గుర్తు చేసినందుకు నేను బాధ పడుతున్నాను.

మియాఁ గారు అనవసరంగా నాపై చేసిన దౌర్జన్యములలోని మరొక దానిని ఇచట ప్రస్తావించుట భావ్యమని భావిస్తున్నాను. వారు బటాల్వీకి విచ్చల విడి స్వేచ్ఛను అందించారు. అతడు నన్ను అన్ని రకాలుగా దూషిస్తు, శాపిస్తు నా గౌరవమునకు భంగము కలిగించాలని ఆశించారు. కావున అతడు మియాఁ గారి అభీష్టమును తెలుసుకొని హద్దులు దాటాడు. అతడు సూక్తి

لَا يُحِبُّ اللّٰهُ الْجَهْرَ بِالسُّوْٓءِ (అన్నిసా: 4/149)

అనగా “అల్లాహ్ అనుచిత బాషణమును ఒప్పుకొనడు.” ను ఏమాత్రం పట్టించుకోకుండా నీచులు, దుష్టులు కూడ చెవులు కొరుక్కునే విధంగా నన్ను దూషించాడు. తుదకు ఈ అపవిత్రుడు వందలాది మంది సమక్షము లో ఢిల్లీ కేంద్ర మస్జిద్‌లో నన్ను తీవ్ర పదజాలంతో దూషించాడు. ఆయా దూషణలను విన్న ప్రజలలో నా సేవకుడైన షేఖ్ హామిద్ అలీ కూడ ఉన్నాడు. అప్పుడు అతడక్కడే ఉండెను. దీనిని మరికొందరు ప్రజలు సైతం ధ్రువీకరించారు. ఇలాగే ఈ పెద్ద మనిషి ఫల్లోర్ స్టేషన్‌లో ఒక సమూహము సమక్షములో నేను కుక్క మరణం మరణిస్తానని నా గురించి అన్నాడు. రచనలలో సర్వసాధారణంగా నా పేరు కాఫిర్, దజ్జాల్ (అవిశ్వాసి) అని పెట్టెను. అతడు 1891 అక్టోబర్ 11వ తేదీన జమ్మూ రాజ్య ఉద్యోగి అయిన మున్షీ ఫతహ్ ముహమ్మద్ పేరున వ్రాసిన పోస్ట్ కార్డ్ ఇప్పుడు నా వద్ద నున్నది. తిట్ల పురాణం తప్ప అందులో

మరేమియును వ్రాయలేదు. బహిరంగ రచనలలో తీవ్రంగా దూషించుట, ప్రతి ఒక్కరు పఠించగల పోస్ట్ కార్డులలో దూషణకు దిగుట, తన వ్యతిరేక ఉద్రేకమును తీవ్ర స్థాయికి చేర్చుట అనే ఈ అలవాటును దేవుడు ఇష్టపడతాడా? లేదా దీనిని బుద్ధిమంతుల అలవాటని అనవచ్చునా? అక్టోబర్ 11వ తేదీ నాటి కార్డులో ఈ పెద్ద మనిషి ఎంతో ఉద్రేకముతో నా గురించి ఇట్లు వ్రాశాడు. ఈ వ్యక్తి వాస్తవంగా అవిశ్వాసి, దజ్జాల్, నాస్తికుడు, పచ్చి అబద్ధీకుడు. ఓ నా దేవుడా! ఓ నా ప్రియమైన అల్లాహ్! ఈ వ్యక్తి తీవ్ర మాటలు, శాపములు, దూషణల సమాధానము నీకే వదిలేశాను. నీ ఇష్టము ఇలాగే ఉన్నచో నీ ఇష్టమే నా ఇష్టము. నీ ప్రీతి తప్ప నాకు మరేమి అవసరం లేదు. నా మనసు నీకు తెలియనిది కాదు. నీ చూపులు నా అంతరము వరకు చేరి ఉన్నాయి. నాలో ఏమైనా తేడా ఉన్నచో దానిని తీసివేయుము. నీ దృష్టిలో నా యందు ఏదైనా చెడు ఉన్నచో నేను ఆ చెడు నుండి నీ ఆశ్రయమును యాచిస్తున్నాను. ఓ నా ప్రియమైన మార్గదర్శకుడా! నాశనమగు దారిని నేను ఎన్నుకున్నచో దాని నుండి నన్ను రక్షించుము. నీ ప్రీతి కలిగే పని నాతో చేయించుము. **నేను నీ వెంట ఉన్నానని** చెప్పినప్పటి నుండి నువ్వు నా కొరకున్నావని, తప్పక ఉంటావని నా ఆత్మ తెలుపుతుంది. మరొకప్పుడు నన్నుద్దేశించి నువ్వు ఇట్లు తెలిపి ఉంటివి.

اِنِّیْ مُهِیْنٌ مَنْ اَرَادَ اِهَانَتَكَ

అనగా నిన్ను అవమానించ దలచిన వానిని నేను అవమానింతును. మరో సందర్భమున నన్ను ఇట్లు ప్రోత్సహిస్తు, కరుణిస్తు నాతో ఇట్లనెను.

اَنْتَ مِنِّیْ بِمَنْزِلَةٍ لَا يَعْلَمُهَا الْخَلْقُ

అనగా నా దృష్టిలో నీకు గల స్థాయిని ప్రజలు ఎరుగరు. అప్పటి నుండే నా శరీరమునకు ప్రాణము లభించెను. నీ ప్రోత్సాహక మాటలు నా గాయాలకు ఔషధముగా పని చేసినవి. నీ ప్రేమానురాగాలతో కూడిన

మాటలు నా బాధాతప్త హృదయమును ఆనందపరిచెను. నేను బాధలలో కూరుకొని ఉన్నప్పుడు నువ్వు నాకు శుభవార్తలందించావు. నేను పీడితుని గా ఉండగా నువ్వు నన్ను ఓదార్చావు. ఓ నా ప్రియతమా! నువ్వు నా కొరకు నేను నీ కొరకు ఉండుట నిశ్చయముగా నాకు సంతోషించదగ్గ విషయమే. నీ దాడులు శత్రువుల వరుసలను చీల్చును. నీ పవిత్ర వాగ్దానములన్నియు నెరవేరును. నువ్వు నీ దాసున్ని క్షమించువాడవు.

మరల నేను మొదటి విషయమును ప్రస్తావిస్తు శ్రోతలకు స్పష్టంగా తెలుపదలచినదేమనగా నేను వ్రాసిన బటాల్వీ గారి కఠిన భాషను కేవలం ఉదాహరణగానే ప్రస్తావించాను. లేనిచో అతని దూషణలు హద్దులు దాటినవి. వాస్తవానికి ఈ దూషణలన్నియు నజీర్ హుసేన్ గారివి. ఎందుకనగా ఉపాధ్యాయుని అభీష్టమునకు విరుద్ధంగా శిష్యునికి ఎన్నడు సాహసము కలుగదు. మియాఁ గారు స్వయంగా దూషించడమే కాక దూషించుటకు ప్రోత్సహించాడు కూడ. బటాల్వీ తిట్టిన తిట్లు మియాఁ గారికి చెడుగా అనిపించలేదు. మియాఁ గారి ఇంట్లో కూర్చొని గర్వముతో నిండిన మరో కరపత్రమును బటాల్వీ వ్రాసెను. అందులో నా గురించి ఈ వాక్యము వ్రాయబడెను. ఇతడు నా వేట. దురదృష్టవశాత్తు ఢిల్లీలో నా చేతికి చిక్కాడు. పారిపోయిన వేట మరల నాకు లభించినందుకు నేను అదృష్టవంతున్ని. శ్రోతలారా! న్యాయంగా చెప్పండి. ఇవెంతటి నీచమైన మాటలు. ఈ కాలపు బుద్ధిమంతులైన నీచ జాతీయులు, బూటకపు నటులు సైతం కొద్ది గొప్ప లజ్జతో మాట్లాడుతారని నిజంగానే తెలుపుతున్నాను. తరాల కొద్ది దుష్టులుగా కొనసాగుతున్న వ్యక్తులు కూడ ఇంతటి నీచ, గర్వముతో నిండిన అహంకారమును తమ గురించి తెలిసిన వ్యక్తి సమక్షములో ఇలా మాట్లడరు. నేను బటాల్వీ వేటనైనచో అతని ఉపాధ్యాయుణ్ణి ఢిల్లీకి వెల్లి ఎందుకు పట్టుకునేవాడిని. శిష్యుడు ఉపాధ్యాయు ని కంటే గొప్పవాడా! ఉపాధ్యాయుడే పిట్ట వలె నా పిడికిలిలో బంధించ

బడ్డప్పుడు నేను బటాల్వీ వేటనా లేక బటాల్వీ నా వేటకే వేటా! శ్రోతలు గమనించవలెను. బటాల్వీ గర్వములు చివరి దశకు చేరుకున్నాయి, అతని మెదడులో ఒక కీటకమున్నది. దానిని అల్లాహ్ తఆలా తప్పకుండా ఒక రోజు తీసి వేయును. ప్రస్తుతం మా వ్యతిరేకులు అబద్ధము, ఆరోపణలతోనే పూట గడుపుతున్నందుకు విచారము! ఫిర్ఔన్ తరహాలో గర్వముతో తమ గౌరవమును నిలుపుకోదలచిరి. తన సైన్యముతో పాటు నీట మునిగి హతమైన రోజు నాటికి మూసా నా వేట అని ఫిర్ఔన్ భావించెను. తుదకు ఎవరు నిజమైన వేటనో నైల్ నది చూపించెను. అనర్హులైన పోటీదారుల వలన కొంత మేరకు నేను కఠిన పదములను వినియోగించక తప్పనందుకు నాకు బాధ కలుగుతుంది. లేనిచో కఠిన పదాలను వాడుట నా స్వభావమునకు విరుద్ధమే. నేను ఏమియును మాట్లాడదలచు కోలేదు. కాని బటాల్వీ, అతని ఉపాధ్యాయుడు నాతో మాట్లాడించారు. ఇప్పటికి తన ధోరణిని మార్చుకొని, నోటిని అదుపులో పెట్టుకున్నచో బటాల్వీకి బాగుంటుంది. లేనిచో ఈ రోజులను రోధిస్తు గుర్తు చేసుకొనును.

بادرد کشاں ہر کہ درافتاد درافتاد

అనగా పీడితుని, నిస్సహాయునితో జగడమాడిన వ్యక్తి నాశనమైతాడు.

وَمَا عَلَيْنَآ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ

అనగా స్పష్టమైన సందేశమందించుట మాత్రమే మా బాధ్యత.

گندم از گندم بروید جوز جو　　از مکافات عمل غافل مشو

అనగా గోధుమ నాటినచో గోధుమ, జొన్నలు నాటినచో జొన్నలే మొలకెత్తుతాయి. అందుకే కర్మల ఫలితములను ఎన్నడు విస్మరించకు. మియాఁ నజీర్ హుసేన్ కల్పిత విజయ ప్రస్తావన వున్నటువంటి ఈ అసత్య కరపత్రములపై ఎవరైతే సంతోషపడుతున్నారో వారికి నేను కేవలం దైవ ప్రీతి కొరకు ఇట్లు సూచిస్తున్నాను. ఈ అసత్యములో మీరు అనవసరం గా పాపమును తమపై వేసుకోకండి. 1891 అక్టోబర్ 23వ తేదీనాటి

కరపత్రములో మియాఁ నజీర్ హుసేన్ గారే చర్చకు రాకుండా ముఖము చాటారని నేనెంతో స్పష్టంగా వివరించాను. ఇది కావాలని చేసిన దుష్టత్వమా లేక నిర్లజ్జ నిందనా! నేను మియాఁ నజీర్ హుసేన్ గారితో భయపడ్డానని నా గురించి అసత్య ప్రచారం చేయబడెను. నవూజుబిల్లాహ్! నేనెన్నడు భయపడలేదు. ఆకాశము నుండి ప్రసాదించబడిన నమ్మకము వుండగా నేనెందుకు భయపడుతాను. ఈ పసలేని ముల్లాలను పూర్తిగా అజ్ఞానులని నేను భావిస్తున్నాను. దైవ ప్రమాణముగా మరణించిన కీటకములకు సమానంగా కూడ నేను వారిని భావించను. మృతులతో జీవితులెవరైనా భయపడుతారా! ధార్మిక జ్ఞానము ఒక ఆకాశ రహస్యమని నిశ్చయంగా భావించండి! ఆకాశము నుండి అనుగ్రహము పొందినవారే ఆయా ఆకాశ రహస్యమును సరైన రీతిలో తెలుసుకోగలరు. దేవుని వరకు చేరుకున్న వ్యక్తి మాత్రమే దైవ గ్రంథ లోతైన రహస్యముల వరకు చేరగలడు. సంపూర్ణ జ్యోతిలో కూర్చున్న వ్యక్తి మాత్రమే పరిపూర్ణ కాంతిని కలిగి వుంటాడు. నేను వారి నీచ దూషణలకు భయపడ్డానని, మలినముతో నిండి వున్న మాటలతో ఆందోళన చెందానని అన్నచో కొంత మేరకు సత్యమయ్యేది కావచ్చును. ఎందుకనగా సత్యమూర్తులు ఎల్లప్పుడు చెడుగా మాట్లాడే ప్రజలతో భయపడతారు. నాగరికులు దూషించే దుష్ట ప్రజల నుండి దూరమే ఉంటారు. బుద్ధిమంతులు దుష్టులతో భయపడక వారి దుష్టత్వముతో భయడపతారు. యదార్థమేమనగా అల్లాహ్ తఆలా మియాఁ నజీర్ హుసేన్ గారిని అవమానపరచాలని, వారి గంభీర ధ్వని వాస్తవమును ప్రజలపై బహిర్గత పరచాలని సంకల్పించెను. ఆ దైవ అభిలాష నెరవేరిందని పరిణితి గల ప్రజలు ఇప్పటికే తెలుసుకొని ఉండవచ్చు. నజీర్ హుసేన్ నిష్టాపరత, దైవ భీతి, జ్ఞానము, విజ్ఞాన ముడి మొత్తం బయట పడింది. నిష్టాపరతను విడిచిపెట్టినందున వారికొక అవమానము జరిగినది. ఇంకా మరొక అవమానము వారికి, వారి అభిప్రాయము

కలిగి వున్న ప్రజల కొరకు సిద్ధంగా వున్నది. దానిని మేము క్రింద ప్రస్తావిస్తున్నాము.

اے خدا اے مالک ارض و سما — اے پناہ حزب خود در ہر بلا
اے رحیم و دست گیر و رہنما — ایکہ در دستِ تو فصل است و قضا
سخت شورے اوفتاد اندر زمین — رحم کن برخلَق اے جان آفرین

امر فیصل از جناب خود نما — تا شود قطع نزاع و فتنہ ہا
اک کرشمہ اپنی قدرت کا دکھا — تجھ کو سب قدرت ہے اے ربُّ الوریٰ
حق پرستی کا مٹا جاتا ہے نام — اک نشاں دکھلا کہ ہو حجت تمام

(1) ఓ దేవుడా! ఓ భూమ్యాకాశాల యజమాని! ఓ ప్రతి ఆపదలో తమ పక్షమును రక్షించువాడా!

(2) ఓ దయామయుడా! కరుణామయుడా! మార్గదర్శకుడా! నిశ్చయంగా తీర్పు, అధికారము నీ చేతిలోనే ఉన్నది.

(3) ప్రపంచములో తీవ్ర భయాందోళన పరిస్థితి గలదు. కావున నువ్వే నీ ప్రజలను కరుణించుము.

(4) వివాదములు, అశాంతి అదృశ్యమగుటకు తన ఆస్థానము నుండి తీర్పు వెల్లఢించు ఒక విషయమును బహిర్గత పరచుము.

(5) తమ శక్తితో ఒక మహిమను చూపించుము. నువ్వే మానవజాతి పోషకుడవు. నీకు సర్వ శక్తులు గలవు.

(6) సత్యము నామరూపాల్లేకుండా మాయమగుతుంది. ఎలాంటి సాకు లేకుండా నువ్వు ఒక సంకేతమును ప్రదర్శించుము.

అల్లాహ్ తఆలా సువార్తవాణి

كِتَابٌ سَجَّلْنَاهُ مِنْ عِنْدِنَا

అనగా: ఈ పుస్తకమును మేము స్వయంగా ధృవీకరించాము

# ఆకాశ తీర్పు

ఆకాశ తీర్పు అనే పుస్తకంను వ్రాసే ముందు స్పష్టము చేయుటకు ఒక విషయమును తప్పక వ్రాయదలచితిని. అనగా అల్లాహ్ తఆలా దృష్టిలో యదార్థముగా విశ్వాసులలో, ఎవరిని అల్లాహ్ తఆలా తన కొరకు ప్రత్యేకంగా ఎన్నుకుంటాడో, తాను స్వహస్తముతో పవిత్రీకరిస్తాడో, తన సత్యమూర్తుల పక్షములో స్థానమిస్తాడో, ఎవరి గురించి ఇట్లు ప్రవచించాడో

فِيْ وُجُوْهِهِمْ مِّنْ اَثَرِ السُّجُوْدِ (అల్ ఫతహ్:48/30)

అనగా వారి గుర్తు వారి ముఖములపై నున్న సాష్టాంగనమస్కారముల చిహ్నాములు తప్పక ఉండవలెను. ఎందుకనగా అల్లాహ్ తఆలా వాగ్దానములు నిశ్చయముగా పూర్తి అగును. కావున పవిత్ర ఖుర్ఆన్‌లో విశ్వాసుల పరిచయముగా ప్రస్తావించబడిన ఈ గుర్తులన్నియు విశ్వాసుని లో తప్పక ఉండవలెను. ఇవి విశ్వాసమునకు అనివార్యము. విశ్వాసులలో మరియు జాతి ఎవరినైతే అవిశ్వాసుడు, అసత్యుడు, దజ్జాల్, నాస్తికుడు అని నిర్ణయించెనో అతని మధ్య తీర్పు కొరకు ఈ లక్షణములే ప్రమాణంగా వుండును. కావున ఎవరైనా తన ముస్లిం సోదరుణ్ని అవిశ్వాసి అని నామకరణం చేసినచో, ఆ వ్యక్తి తాను విశ్వాసుడని అంగీకరిస్తున్నట్లు, لَااِلٰهَ اِلَّا اللهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللهِ (లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్) కలిమాను నమ్ముతున్నట్లు, ఇస్లాం విశ్వాసములన్నిటిని నమ్ముతున్నట్లు, అల్లాహ్ తఆలా సర్వ విధులు, హద్దులు, ఆదేశములను విధులు, హద్దులు, ఆదేశములుగా నమ్ముతున్నట్లు, సాధ్యమైనంత వరకు వాటిని ఆచరిస్తున్నట్లు సంతృప్తి చెందనిచో చివరిగా తీర్పు కొరకు ఈ పద్ధతిని అవలంభించ

వలెను. అనగా ఒక విశ్వాసి, అవిశ్వాసుని మధ్య వ్యత్యాసమును గుర్తించుటకు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించిన పద్ధతిలో ఇరువురి లక్షణములను పరీక్షించవలెను. తద్వారా అల్లాహ్ తఆలా దృష్టిలో ఎవరు నిజంగానే విశ్వాసుడో అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు అవిశ్వాస ఆరోపణ నుండి అతనికి విముక్తి కల్గించును. అతనిలో మరియు అతని ప్రతిపక్షునిలో తేడాను చూపించుగాక! ప్రతి రోజు జరుగుతున్న వివాదము ముగించుగాక! మియాఁ నజీర్ హుసేన్, అతని శిష్యుడు బటాల్వీ అభిప్రాయము మేరకు నేను నిజంగానే అవిశ్వాసున్ని, దజ్జాల్, అసత్యుణ్ణి, శాపగ్రస్తున్ని, ఇస్లాం పరిధి నుండి బయట పడినచో అల్లాహ్ తఆలా విశ్వాసులకు పోటీగా నన్ను ధృవీకరిస్తు ఎలాంటి సంకేతము వెల్లడించడనే విషయమును ప్రతి వివేకవంతుడు అర్థము చేసుకోవచ్చును. ఎందుకనగా అల్లాహ్ తఆలా అవిశ్వాసులకు, తమ ధర్మ విరోధులకు అనగా నిజంగానే అవిశ్వాసులైన, ధర్మభ్రష్టులైన వారికి విశ్వాస లక్షణాలను చూపించుటకు తన సహాయమును వ్యక్తపరచడు. వారు ధర్మ శత్రువులని, విశ్వాస వరమును పొందని వారని తెలిసినను ఎందుకు వారికి సహకరించును. ఎలాగైతే మియాఁ నజీర్ హుసేన్, బటాల్వీ నా గురించి అవిశ్వాసుడు, ధర్మహీనుడని ఫత్వా వ్రాశారో అలాగే నిజంగానే నేనే అవిశ్వాసుణ్ణి, దజ్జాల్‌ను, ధర్మ శత్రువుడనైనచో అల్లాహ్ తఆలా ఎప్పటికి ఈ పోటీలో నాకు సహకరించడు. తన సహాయముల నుండి నన్ను దూరముంచి ఇంతటి పెద్ద అసత్యుణ్ణి శిక్షించే విధంగా అవమానపర్చును. ఫలితముగా ముస్లిములు నా నుండి నష్టము కలుగకుండా రక్షింప బడుదురు. ముస్లిములందరు నా కుట్ర నుండి సురక్షితంగా ఉందురు. కాని ప్రకృతి అద్భుతంతో మియాఁ నజీర్, వారి జమాఅత్ ప్రజలు బటాల్వీ మొదలగు వారు సహాయ సంకేతములలో విఫలమై, పరాజయులై దైవ సహాయము నాకు లభించినచో కూడ ప్రజలకు వాస్తము స్పష్టంగా

తెలిసిపోవును, రోజు జరుగుతున్న వివాదము సైతం సమసిపోవును.

సంపూర్ణ నిష్టాపరులు, పరిపూర్ణ విశ్వాసుల కొరకు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో నాలుగు అఖండ, ఆకాశ సహాయముల వాగ్దానము చేశాడు. అవే సంపూర్ణ విశ్వాసుని గుర్తింపునకు పరిపూర్ణ లక్షణములు. అవిట్లు గలవు. **ఒకటి:** సంపూర్ణ విశ్వాసునికి తరచుగా అల్లాహ్ తఆలా శుభవార్తలు అందిస్తాడు. అనగా అతని కోరికలు లేదా అతని స్నేహితుల అవసరాల గురించి ముందస్తుగా శుభవార్తలు అతనికి తెలుపబడుతాయి. **రెండవది**: సంపూర్ణ విశ్వాసునికి అతని వ్యక్తిగత లేదా అతని బంధువుల గురించి పరోక్ష వార్తలు తెలుపబడతాయి. ఇంతే కాక ప్రపంచంలో దైవ నిర్ణయం మేరకు సంభవించే లేదా ప్రపంచంలోని ప్రఖ్యాత ప్రజల గురించి కలిగే మార్పుల పట్ల ఆ సంపూర్ణ విశ్వాసునికి తరచుగా వార్తలు తెలుప బడతాయి. **మూడవది:** సంపూర్ణ విశ్వాసుని దుఆలు (ప్రార్థనలు) అధికంగా ఆమోదించబడతాయి. అతనికి ముందస్తుగానే ఆయా దుఆల ఆమోదము గురించి సమాచారము కూడ అందించబడుతుంది. **నాలుగవది:** సంపూర్ణ విశ్వాసునికి పవిత్ర ఖుర్ఆన్ క్రొత్త క్రొత్త రహస్యములు, జ్ఞానములు, విచిత్రమైన గొప్ప విషయములు అందరి కంటే ఎక్కువగా అందించబడతాయి. ఈ నాలుగు లక్షణములలో ఇతరుల కంటే అధికంగా సంపూర్ణ విశ్వాసుడు విజయము సాధిస్తాడు. ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా తరపున సంపూర్ణ విశ్వాసునికి శుభవార్తలు లభిస్తాయని లేదా సదా తక్షణమే అతని ప్రతి దుఆ ఆమోదించబడుతుందని లేదా ప్రపంచంలో సంభవించే ప్రతి సంఘటన గురించి అతనికి సమాచారము అందించబడుతుందని లేదా అనుక్షణం పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు అతనికి తెలుపబడతాయని గట్టి నిబంధన ఏమియును లేదు. కాని ఇతరులతో పోల్చినచో ఈ నాలుగు లక్షణములలో విశ్వాసునికే ఆధిక్యత లభిస్తుంది. బలహీన విశ్వాసునికి కూడ అప్పుడప్పుడు ఇటువంటి వరముల

నుండి కొంత భాగము ప్రసాదించుట సాధ్యమే. కాని వాటికి నిజమైన వారసునిగా సంపూర్ణ విశ్వాసుడే నిలుస్తాడు. కాని ప్రతి దుష్టునికి, పాపిష్టికి, అవివేకునికి సంపూర్ణ విశ్వాసుని ఈ స్థాయి లభించదనే విషయం నిజమే. కనుక ఈ పోటీ ద్వారనే ఎంతో స్పష్టమైన, సులభ పద్ధతిలో నిజమైన, సంపూర్ణ విశ్వాసున్ని గుర్తించవచ్చును. నిశ్చయంగా ఈ లక్షణములన్నియు వాటంతట అవే సంపూర్ణ విశ్వాసుని ద్వారా వ్యక్తమవుతుంటాయి. కాని ఒక్కో సారి కొన్ని ఇబ్బందులు కూడ ఎదురవుతాయి. ఉదా॥ దైవ నిర్ణయము మేరకు సఫలము లభించని కొందరు వ్యక్తులు కూడ కొన్ని సార్లు సంపూర్ణ విశ్వాసుని వద్దకు దుఆ చేయించుకొనుటకు వస్తుంటారు. మారలేని దైవ నిర్ణయము వారికి విరుద్ధంగా లిఖించబడి ఉంటుంది. కనుక ఆయా ప్రజలు తమ విఫలము వలన సంపూర్ణ విశ్వాసుని ఆ ఆమోద లక్షణమును గుర్తించలేక పోవడమే కాక మరింత సందేహంలో పడిపోతారు. తాము సఫలము కానందున సంపూర్ణ విశ్వాసుని ఆమోద విశిష్టతలను తెలుసుకోలేక పోతారు. కాని సంపూర్ణ విశ్వాసునికి అల్లాహ్ తఆలా దృష్టిలో ఎంతో గొప్ప స్థాయి ఉంటుంది. అతని కొరకు అతని భక్తి, దుఆతో పెద్ద పెద్ద క్లిష్ట పనులు కూడ చక్క బెట్ట బడతాయి. మార్పునకు గురికాని నిర్ణయములను పోల్చి ఉన్న నిర్ణయములు సైతం మార్చబడతాయి. కాని వాస్తవానికి ఖచ్చితమైన దైవ నిర్ణయము సంపూర్ణ విశ్వాసుని దుఆల వలన ఎన్నటికి మార్చబడదు. ఆ సంపూర్ణ విశ్వాసుడు దైవ ప్రవక్త లేదా సందేశహరుని స్థాయి కలిగి ఉన్నను మార్చబడదు. సారాంశమేమనగా సంపూర్ణ విశ్వాసుడు ఈ నాలుగు లక్షణములలో ఇతరులకు పోటీగా స్పష్టమైన విశిష్టతను పొందుతాడు. శాశ్వతంగా సఫలుడు, విజయుడు కాలేడు. స్వచ్ఛమైన, సంపూర్ణ విశ్వాసునికి అధికంగా శుభవార్తలు, అధికంగా దుఆల ఆమోదం, ఎక్కువగా పరోక్ష వార్తలు, అధిక మహిమలు, పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానములు అధిక భాగంలో లభిస్తాయి. అతనిని

ఇతరులతో పరీక్షించుటకు ఇంతకంటే ఉత్తమ పద్ధతి మరొకటి లేదు. అనగా ఇరువురిని ఈ విధంగా పరీక్షించవలెను, గుర్తించవలెను. ఇద్దరు వ్యక్తులలో ఎవరు అల్లాహ్ తఆలా దృష్టిలో సంపూర్ణ విశ్వాసులు ఎవరు అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ స్థాయిని కోల్పోయారో తెలుసుకొనుటకు ఈ నాలుగు లక్షణములతో పోటీ నిర్వహించవలెను. అనగా ఈ నాలుగు లక్షణములను ప్రమాణంగా నిర్ణయించి పోటీ సందర్భంలో ఈ ప్రమాణం ప్రకారం ఎవరు సంపూర్ణులుగా నిలుస్తున్నారు మరెవరు బలహీనంగా ఉంటారో పరీక్షించవచ్చును.

కేవలం అల్లాహ్ తఆలా కొరకు, సత్య ప్రకటనకై ఈ పోటీని నేను హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నానని ప్రజలు సాక్ష్యంగా ఉండ గలరు. నాకు పోటీగా రాదలచిన వారిలో మొదటి వ్యక్తిగా మియాఁ నజీర్ హుసేన్ ఢిల్లీ నివాసులున్నారు. వీరు 50 సం॥ కంటే అధిక కాలము నుండి పవిత్ర ఖుర్ఆన్, హదీస్‌లను బోధిస్తు తమ విద్య, ఆచరణ ఆదర్శంను చూపిస్తు పరిశోధించకుండా, తెలుసుకోకుండా నా పై అవిశ్వాస ఫత్వా వ్రాశారు. పశువుల స్వభావికులైన ప్రజలను అపోహకు గురి చేసి వారి ద్వారా తీవ్రంగా తిట్టించారు. బటాల్వీని పిచ్చెక్కిన జంతువు వలె అవిశ్వాస, శాప నురుగును నోటి నుండి కక్కుటకు విడుదల చేసి, తాను స్వయంగా సంపూర్ణ విశ్వాసుడు, షేఖుల్ కుల్, షేఖుల్ అరబ్ వల్ అజమ్ (ప్రపంచ వ్యాప్తంగా పెద్ద నాయకుని) అవతారమెత్తెను. అందుకే అందరి కంటే ముందుగా పోటీకి రావాలని వారికే ఆహ్వానము పంపుతున్నాను.

ఇప్పుడు స్వప్నములు వస్తున్నాయని ప్రకటిస్తున్న బటాల్వీని కూడ వారు తమ వెంట కలుపుకొను అధికారము గలదు. పుణ్యాత్ముడైన కీ॥ శే॥ మౌల్వీ అబ్దుల్లాహ్ గారి కుమారుడైన మౌల్వీ అబ్దుల్ జబ్బార్ గారిని, నా గురించి శాశ్వత దుర్మార్గుడని దైవవాణి పొందినట్లు ప్రచురించిన, అవిశ్వాసుడని ఫత్వా వెల్లడించిన మౌల్వీ అబ్దుర్రహ్మాన్ లఖూఖావాలె,

వారి అనుయాయులలో ఉన్నటువంటి మౌల్వీ ముహమ్మద్ బషీర్ భూపాల్వీ ని ఈ పోటీలో తమ వెంట కలుపుకోవచ్చును. మియాఁ గారు తమ అలవాటు మేరకు పై వ్యక్తులను కలుపుకొననిచో వీరందరు నా ముందుకు రావలెను. వీరందరు ముఖం చాటేసినచో మౌల్వీ రషీద్ అహ్మద్ గంగోహి గారు ఈ పని కొరకు ధైర్యం చేయవలెను. ఎందుకనగా ముఖల్లదీన్ పార్టీకి ప్రథమ సభ్యులు వారే. ఈ గౌరవనీయ విద్యావంతుల వలె నన్ను అవిశ్వాసి, వారితో పాటు ఖ్యాతి గడించిన ప్రముఖులు, సన్యాసులు, పీర్లు, పీఠాధిపతులలోని వ్యక్తి కూడ పాల్గొనవచ్చును. వీరందరు పోటీకి సిద్ధం కాకుండా వ్యర్థ సాకులు, అవివేక కారణాలతో నా ఈ ఆహ్వానంను స్వీకరించని యెడల అల్లాహ్ తఆలా నిదర్శనం వీరందరిపై పూర్తి అయినది. నేను అవతరించబడ్డాను, విజయ శుభవార్త నాకు అందించ బడెను. కనుక నేను పైన తెలిపిన గౌరవ సభ్యులను పోటీకి ఆహ్వానిస్తు న్నాను. నా సమక్షంలో వచ్చేవారెవరైనా ఉన్నారా? పోటీకి మంచి ఏర్పాట్లు ఈ విధంగా ఉన్నాయి. పంజాబ్ రాజధాని అయిన లాహోర్‌లో ఈ పరీక్ష కొరకు ఒక సమితి ఏర్పాటు చేయవలెను. ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రతిపాదనను ఒప్పుకున్నచో సమితి సభ్యులను ఇరువురి ఆమోదంతో నిర్ణయించవచ్చును. విభేదాలు తలెత్తినచో అధిక సభ్యుల అభిప్రాయంకు ప్రాధాన్యత ఇవ్వబడును. నాలుగు లక్షణాలను పూర్తిగా పరీక్షించుటకు ఇరు పక్షములు ఒక సంవత్సరం వరకు సమితికి నిర్ణీత తేదీలో తమ లేఖలను పంపిస్తుండవలెను. అనంతరం సమితి ద్వారా నిర్ణీత తేదీలలో వివరాలతో సహా అందిన వ్యాసాలు ముట్టినట్లు ఇరువురికి రసీదులు కూడ పంపబడును. **మొదటి లక్షణం**: అనగా శుభవార్తలను పరీక్షించు టకు ఈ పద్ధతి అవలంభించబడును. అల్లాహ్ తఆలా తరపున అందిన సువార్తవాణి మొదలగు వాటిని తేదీ మరియు నలుగురు ముస్లింల సాక్ష్యంతో పూర్తి కాక ముందే సమితికి పంపవలను. ఆ సమితి వాటిని

తేదీతో సహా తమ రిజిస్టర్‌లో నమోదు చేయవలెను. దీనిపై సభ్యులందరి లేదా కనీసం ఐదుగురు సభ్యులు సంతకం చేసిన తర్వాత ఒక రసీదు పంపిన వ్యక్తికి ఖచ్చితంగా పంపవలెను. అనంతరం ఆ శుభవార్త సత్య లేదా అసత్య ఫలితం కొరకు నిరీక్షించవలెను. ఏదేని ఫలితం వెలువడిన తర్వాత దానిని భద్రపరచుటకు దాని సాక్ష్యంతో సహా రిజిస్టర్‌లో నమోదు చేయవలెను. నిర్ణీత పద్ధతి మేరకు సభ్యుల సాక్ష్యాలు దానిపై నమోదు చేయవలెను. **రెండవ లక్షణం:** అనగా ప్రపంచం గురించి వెలువడిన సంఘటనలు. దీని గురించి కూడ ఇదే విధంగా నడుచుకోవలెను. సమితి వద్ద ఈ రహస్యాలన్ని న్యాస రూపంలో సురక్షితంగా ఉండును. ఇరు పక్షములు పోల్చుటకు ఈ విషయాలను ఒక బహిరంగ సభలో ప్రవేశ పెట్టక ముందు ఎట్టి పరిస్థితిలో కూడ బయటి వ్యక్తికి ఏమాత్రం తెలుప కుండా ఉంచునని సమితి ప్రమాణపూర్వకంగా అంగీకరించవలెను. ఏదేని రహస్యంను బయటికి వెల్లకుండా ఆపే శక్తి సమితికి లేనప్పుడు మినహాయింపు ఇవ్వబడును. **మూడవ లక్షణం:** అగనా దుఆ ఆమోద పరీక్ష. దీని పద్ధతి ఇట్లుండును. అదే సమితి ప్రతి మతానికి చెందిన అన్ని రకాల పీడితులను అందించుటకు ఒక బహిరంగ కరపత్రం ఇచ్చును. ఏ మతానికి చెందిన వ్యక్తి అయినను అనగా ముస్లిం కావచ్చును, క్రైస్తవుడు కావచ్చును లేదా హిందువు కావచ్చును లేదా యూదుడు కావచ్చును లేదా మరే మతస్తుడు లేదా విశ్వాసం కలిగి ఉండవచ్చును. అతడు ఏదేని పెద్ద ఆపదలో చిక్కుకొని ఉన్నచో అతను ఆ పీడితుల పక్షంలో ప్రవేశపెట్టవలెను. తద్వారా కులమతాలకతీతంగా చేర్చుకోబడును. ఎందుకనగా అల్లాహ్ తఆలా శారీరకంగా ప్రాపంచిక ప్రయోజనాలను అందించుటకు తమ దాసులలో విభిన్న మతాలలో ఎలాంటి భేదంను పాటించలేదు. పీడితులను అందించుటకు ఒక నెల లేదా సమితి సముచితంగా భావించిన ప్రకారం గడువు విధించవలెను. అప్పటి వరకు

వారి నామములు తండ్రి పేరు, చిరునామాతో సహా ఒక పెట్టెలో భద్రపరుస్తూ పోవలెను. అనంతరం వారి నామములు, తండ్రి పేరు, జాతి పేరు, చిరునామా వృత్తి మొదలగు వివరాలతో సహా వ్రాసి ఇరు పక్షముల ముందట ఆయా పీడితులను సమర్పించవలెను. ఇరుపక్షములు ఆయా పీడితులను చూసి ఆ వ్యక్తులను చిట్టి ద్వారా పంచుకోవలెను. ఏవరైనా పీడితులు సుదూర ప్రాంతంలో ఉన్నచో దూరము వలన లేదా స్థోమత లేనందున అతడు హాజరు కాలేనిచో సమితిలోని ఒక భాగం ఆ పీడితుడు నివాసముంటున్న ఆ నగరంను సందర్శించి అతని ఆపద వివరాల పత్రమును సమితికి అందించవలెను. చిట్టి వేసిన తర్వాత ప్రతి ఒక్క పక్షంనకు లభించిన పీడిత వ్యక్తి ఆ పక్షంనకు కేటాయించినట్లు భావించ బడును. ఎందుకనగా అల్లాహ్ తఆలా చిట్టి ద్వారా ఆ పక్షంనకు ఆ వ్యక్తిని అందించెను. ఆయా పీడితులను అందించుటకు నిర్ణీత తేదీని కొన్ని వారాల ముందే కరపత్రం ప్రచురించవలెను. తద్వారా ఆయా పీడితులు నిర్ణీత తేదీలో హాజరు కాగలరు. ఈ కరపత్రాల మొత్తం ఖర్చు నేనే చెల్లింతును. [1] పీడితుల వివరాలతో కూడిన దస్తావేజుల ఒక్కొక్క నకలు సమితి కూడ తమ కార్యాలయంలో సురక్షితంగా పెట్టుకోవలెను. నిర్ణీత సంవత్సరంనకు అదే రోజు మొదటి రోజుగా గుర్తించబడును. ప్రతి ఒక్క పక్షం తమ తమ పీడితుల కొరకు దుఆ చేస్తుండును. క్రమ పద్ధతిలో పైన తెలిపిన చర్యలని సమితి రిజిస్టర్‌లో నమోదు చేస్తుండ వలెను. ఒక వేల ఒక సంవత్సర కాలంలో ఆమోదించబడినట్లు స్పష్టంగా

[1] **సూచన:** బహిరంగ సభలో ఈ వ్యాసం చదివినప్పుడు సాహితివేత్త మరియు పంజాబ్ గెజిట్ సియాల్కోట్ పత్రిక యజమాని అయిన నా సోదరులు గులాం ఖాదిర్ గారు లిఖితపూర్వకంగా ఇట్లు తెలిపిరి. కరపత్రముల ముద్రణకు సంబంధించిన ఖర్చులన్ని నేను చెల్లింతును. అల్లాహ్ తఆలా వారికి ఉత్తమ ప్రతిఫమందించు గాక! సమాప్తం.

తెలియక ముందే ఎవరైనా మృతి చెంది, తమ పోటీకి చెందిన విషయమును అసంపూర్తిగా విడిచి పెట్టి పోయినచో అతడు పరాజయం పాలైనట్లు పరిగణించబడును. ఎందుకనగా అల్లాహ్ తఆలా తన ప్రత్యేక సంకల్పంతో అతని లక్ష్యం నెరవేరకుండా చేసి అతని అసత్యంను వ్యక్త పరచెను. పీడితుల అధిక సంఖ్యను నిబంధనగా ఎందుకు పెట్టబడెననగా దుఆల ఆమోద పరీక్ష అధిక సంఖ్య ద్వారా మాత్రమే వెలువడును. లేనిచో మేము తెలిపినట్లు దుఆ చేయించుకొనువారు తక్కువ మంది అయినప్పుడు అనగా ఉదా॥ ఇద్దరు ముగ్గురు వ్యక్తులే ఉన్నచో వారు తమ అపజయంలో దైవ తుది నిర్ణయానికి చెందిన వారు కావచ్చును. అనగా వారెటువంటి స్థితిలో కూడ తమ ఆపదల నుండి విముక్తి పొందలేరని దేవుని తరపున నిర్ణయించబడి ఉండవచ్చును. అనుకోకుండా జరిగే ఇటువంటివి తరచుగా మంచి దైవ మిత్రులకు, సందేశహరులకు ఎదురవుతాయి. తద్వారా వారి దుఆల ప్రభావంతో కొందరు ప్రయోజనం పొందరు. వారు దైవ తుది నిర్ణయంకు గురి కావడమే దీనికి ప్రధానం కారణం. కావున ఒకరు లేదా ఇద్దరు పీడితులను పరీక్షగా నిర్ణయించుట మోసం చేయు ఒక పద్ధతి అగును. వారు తమ అసఫలంలో దైవ తుది నిర్ణయానికి గురి అయినవారు కావచ్చును. వారు ఒక దైవామోదిత వ్యక్తిని ఆశ్రయించినచో తాము దైవ తుది నిర్ణయంకు గురైనందున ఆ దైవ మిత్రుని ఆమోదం పనికిరాదు. వారు బహుశా తమ ఆలోచనను అపోహ వైపు మరల్చి ఆ దైవ మిత్రుని పట్ల చెడుగా భావిస్తారు. ఫలితంగా తమ ఇహలోకంతో పాటు పరలోకంను కూడ కోల్పోతారు. ఎందుకనగా ఇటువంటి పరీక్ష పద్ధతిలో కొందరు వ్యక్తులు ప్రవక్తల సమయంలో సన్మార్గం కోల్పోయి, ధర్మభ్రష్టులయ్యే స్థితి ఏర్పడింది. దైవ మిత్రుల సూక్ష్మ జ్ఞానం దుఆల అధిక ఆమోదంతోనే గుర్తించబడును. అనగా వారి దుఆలు అధికంగా ఆమోదించబడతాయి, మొత్తం ఆమోదించబడవు. ఆశ్రయించే వారి సంఖ్య ఎక్కువ కానంత

వరకు ఆమోదం అనే విషయం తేలే అవకాశం లేదు. దుఆలు ఆమోదించబడు సంపూర్ణ విశ్వాసునితో ఇతర వ్యక్తిని పోల్చినప్పుడే అధిక సంఖ్యపు పూర్తి వాస్తవికత, గొప్పతనం వెలువడును. లేనిచో ప్రతి దుష్టుని, విమర్శకుని దృష్టిలో ఆ అధిక సంఖ్య కూడ తక్కువగా కనిపించును. కావున దుఆల అధిక ఆమోదము వాస్తవానికి పోల్చి చూడవలసిన విషయం. తిరస్కృతిని నోరు మూయించుటకు అవసరమున్న ఖచ్చితత్వం, నమ్మకం, గట్టి నిదర్శనం పోటీతోనే స్పష్టమగును. ఉదా॥ పీడితులైన వెయ్యి వెయ్యి మంది పీడితులను సంపూర్ణ విశ్వాసులని, దుఆల ఆమోద దావా చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు అప్పగించవలెను. ఒక వ్యక్తి దుఆల ఆమోద ప్రభావం ఎలా ఉండవలెననగా ఒక వ్యక్తికి అప్పగించిన 25 లేదా 50 మంది పీడితులు విఫలమై మిగతా వారందరు సఫలం కావలెను. రెండవ వ్యక్తికి అప్పగించిన 25 లేదా 50 మంది సఫలమై మిగతా వారందరు విఫలం కావలెను. అప్పుడే ఆమోదము మరియు నిరాకరణకు గురైన వారిలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించును. జరగవలసిన మరియు జరగని విషయాలను దైవం ముందుగానే నిర్ణయించినందున దుఆ ఆమోదం శూన్యమనే అనుమానాలు, సందేహాలలో ఈ కాలపు ప్రకృతిని విశ్వసించే వర్గం లీనమైనట్లు కనిపిస్తుంది. కాని ఈ అనుమానాలు పూర్తిగా నిరర్థకమైనవి. వాస్తవమైన విషయమేమనగా ఔషధాలలో కొన్ని హద్దులు ఉన్నను సర్వజ్ఞుడైన అల్లాహ్ తఆలా వాటిలో సహజ చట్టముల ప్రభావాలను పెట్టినాడు. ఇలాగే దుఆలలో సైతం ప్రభావాలను పెట్టాడు. అవి ఎల్లప్పుడు నిజమైన అనుభవాలతో రుజువగుతున్నవి. సర్వ కారణాలకు కారకుడైన పవిత్ర దేవుడు దుఆల ఆమోదంను ఆది నుండి తమ సున్నత్ (పద్ధతి)గా నిర్ణయించాడు. పీడితులైన వ్యక్తులు దైవ దృష్టిలో విముక్తి పొందునట్లు అర్హులైన ప్రజలకు పవిత్ర ఆత్మల దుఆల, దృష్టి వలన లేదా ప్రపంచంలో నున్న వారి ఉనికి శుభంతో విముక్తి పొందుతారు. ఎందుకనగా ఆ

సత్యమూర్తులు దైవ సామీప్యం, ఆమోద సత్కారం పొంది ఉంటారు. ప్రపంచంలో చాలా మంది విగ్రహారాధకులు కూడ ఉన్నారు. అటువంటి ప్రజలు తమ ఆపదల గురించి సంపూర్ణ విశ్వాసుణ్ణి ఆశ్రయించరు. కొందరైతే దుఆల ఆమోదంను నమ్మనే నమ్మరు. పూర్తిగా ప్రణాళికలు, వస్తువులకు బందీలై ఉంటారు. వారి జీవితంను చూసినచో దూరదృష్టి లేని ఒక వ్యక్తి వారి కష్టములు కూడ దూరమైతాయనే మోసమునకు గురి కావచ్చును. దైవ మిత్రుల దుఆలు మాత్రమే అధికంగా ఆమోదించ బడతాయనే విషయం ఎలా స్పష్టంగా రుజువగుతుంది! ఈ సందేహానికి పవిత్ర ఖుర్ఆన్‌లో సమాధానం ఇవ్వబడినది. ఎవరైనా ఒక వ్యక్తి తన అవసరాల నిమిత్తం విగ్రహంను ఆశ్రయించినా లేదా దేవతల వైపు వెళ్లినా లేదా తమ ప్రణాళికను అవలంభించినా వాస్తవానికి అల్లాహ్ తఆలా పవిత్ర ప్రకృతి చట్టం ఇట్లు గలదు. ఈ విషయాలన్ని ఆమోదితుల ప్రభావంతోనే కార్యరూపం దాల్చుతాయి. వారి పవిత్ర శ్వాసలతో, వారి శుభములతో ఈ ప్రపంచం కొనసాగుతుంది. వారి శుభంంతోనే వర్షాలు కురుస్తాయి, ప్రపంచంలో శాంతి ఉంటుంది, విపత్తులు దూరమైతాయి, పీడనములు అంతమైతాయి, వారి శుభంతోనే ప్రాపంచికులు తమ ప్రణాళికలలో సఫలమైతారు. వారి శుభంతోనే చంద్రుడు ఉదయిస్తాడు, సూర్యుడు ప్రకాశిస్తాడు. వారు తమ ఉనికి పరంగా ప్రపంచంలో కొనసాగు తున్నంత వరకు ప్రపంచ జ్యోతి అనబడును, వారి వల్లనే ప్రపంచం కాంతిమయంగా ఉంది. వారు తమ ఉనికిని కోల్పోయిన వెంటనే ప్రపంచం అంతమైపోవును. ఎందుకనగా ప్రపంచానికి నిజమైన సూర్య, చంద్రులు వారే. మానవ జాతి ఆశయాలు మాత్రమే కాక జీవిత ఆధారానికి వారే కారకులని ఈ ఉపన్యాసంతో స్పష్టమగుతుంది. మానవజాతి మాత్రమే కాక ప్రతి ఒక్క ప్రాణి మనుగడ, స్థిరత్వంనకు వారే ఆధారం. వారు లేనిచో విగ్రహాలతో ఏమి లభించును! ప్రణాళికలతో ప్రయోజనం

ఏమటి! ఇదొక అతి సూక్ష్మమైన రహస్యం. దీనిని అర్థం చేసుకొనుటకు కేవలం తెలివితేటలు సరిపోవు. జ్ఞానులకు లభించే కాంతి అవసర ముందును. వాస్తవానికి ఈ సందేహాలన్ని పోటీతో మాత్రమే దూరమైతాయి. ఎందుకనగా పోటీ జరిగినప్పుడే అల్లాహ్ తఆలా తరపున నిజమైన ఆమోదం, సత్యమైన శుభం కలిగిన వ్యక్తి బహిర్గతం కావాలని అల్లాహ్ తఆలా తన ప్రత్యేక సంకల్పంతో ఆశిస్తాడు. విగ్రహారాధకుడు దైవ ఏకత్వం విశ్వాసితో పోటీపడినచో దుఆల ఆమోదంలో పరస్పరం పరీక్షించుకున్నచో విగ్రహారాధకుడు ఘోరంగా అవమానానికి గురవుతాడు. అందుకే విశ్వాసుని పరీక్షకు ఇంతకు కంటే సులభమైన మరో పద్ధతి లేదని నేనింతకు ముందే చెప్పాను. సంపూర్ణ విశ్వాసికి దైవ వివేకంతో ఏదేని దుఆ ఆమోదించబడదని అల్లాహ్ తఆలా తెలిపినప్పుడు ఆ పని కొరకు ఐరోపా, అమెరికా ప్రణాళికలన్నిటిని వినియోగించినా లేదా ప్రపంచంలోని విగ్రహాలన్నిటి సమక్షంలో తల బాదుకున్నా లేదా ప్రపంచ వాసులందరు తమ తమ దుఆలలో ఈ విషయంలో సఫలం ఆశించినా అది సాధ్యం కాదు. నిస్సందేహంగా సంపూర్ణ విశ్వాసుని శుభం ప్రపంచమంతటా వ్యాపిస్తుంది. అతని శుభం వల్లనే ప్రపంచ మనుగడ కొనసాగుతుంది. ఎవరైనా అతణ్ణి గుర్తించినా గుర్తించకపోయినా సరే తెర వెనుక అతని వల్లనే ప్రతి ఒక్కరి అవసరాలు తీరుతాయి. కాని ఎవరైతే ఒక ప్రత్యేక సంకల్పం, విశ్వాసంతో అతనిని ఆశ్రయిస్తారో వారు అతని శుభంతో ప్రాపంచిక అవసరాలను తీర్చుకోవడంతో పాటు తమ ధర్మంను కూడ మెరుగుపర్చుకుంటారు, తమ విశ్వాసాలను దృఢపర్చుకుంటారు, తమ ఈశ్వరుణ్ణి గుర్తిస్తారు, వారు విశ్వసనీయతతో సంపూర్ణ విశ్వాసుని ఆశ్రయంలో కొనసాగుతు మధ్యలోనే పారిపోకుండా ఉన్నచో తరచుగా ఆకాశ సంకేతాలను దర్శింతురు.

ఈ వ్యాసంలో నేను వివిధ రకాల బాధితుల నియమంను

వ్రాయడానికి గల కారణమేమనగా ఇలా అన్ని రకాల బాధల పరిస్థితులలో అల్లాహ్ తఆలా కరుణ బహిర్గతమగును. ప్రతి స్వభావం, ఆసక్తి గల వ్యక్తి దీనిని అర్థం చేసుకోగలడు. వివిధ రకాల బాధితుల ఉదాహరణలను ఇట్లు అర్థం చేసుకోవచ్చును. ఉదా॥ ఒకరు వివిధ రకాల వ్యాధులలో చిక్కుకొని ఉండవచ్చును, మరొకరు అక్రమంగా శిక్షకు గురై ఉండవచ్చును లేదా గురి కాబోతుండవచ్చును, ఇంకొకరి ప్రియమైన కుమారుడు తప్పి పోయి ఉండవచ్చను లేదా మరొకరికి సంతాన భాగ్యం కలుగక పోవచ్చును. మరొకరు గౌరవ, మర్యాదలు పొందిన తర్వాత అవమానానికి గురై దయనీయ స్థితిలో ఉండవచ్చును, ఇంకొకరు ఒక క్రూరుని పిడికిలిలో చిక్కుకొని ఉండవచ్చును. ఇంకొకరు శక్తికి మించిన మరియు తీర్చలేని రుణంలో తీవ్ర ఒత్తిడికి లోనగుతుండవచ్చును, మరొకరి ప్రియమైన సంతానం ఇస్లాంను వీడి ధర్మభ్రష్టుడు అయిఉండవచ్చును, ఇంకొకరు ఇప్పుడు మనం ప్రస్తావించలేని విధ్ధైమన బాధ, ఇబ్బందిలో చిక్కుకొని కూడ ఉండవచ్చును. **నాలుగవ లక్షణం:** అనగా పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానములు తెలియుట. ఇందులో ఉత్తమ పద్ధతి ఏమనగా ప్రతి ఒక్క వర్గం పవిత్ర ఖుర్ఆన్‌లోని కొన్ని సూక్తుల జ్ఞానములు, విషయాలు, అంశాలను వ్రాసి సమితికి సభా ప్రాంగణంలోనే వినిపించవలెను. ఒక వర్గంవారు వ్రాసిన విషయాలు ఇంతకు ముందటి విశ్లేషణ పుస్తకంలో ఉన్నట్లు రుజువైనచో అతను కేవలం వాటిని నకలు చేశాడని భావించబడి ఆగ్రహానికి గురగును. కాని అతను వ్రాసిన జ్ఞానములు, విషయాలు నిజంగానే సరియైనవి, అసంపూర్ణంగా కాక నూతన, క్రొత్తవిగా ఉండి, మాజీ విశ్లేషకుల మెదడుకు తట్టని విధంగా ఉండి, అన్ని రకాలుగా అవి పవిత్రమై పవిత్ర ఖుర్ఆన్ మహిమ, గొప్పతనం, స్థాయిని వ్యక్తపరచినచో, అవి ఒక వైభవం, గాంభీర్యం, సత్య కాంతిని కలిగి ఉన్నచో అవి దేవుని తరపున ప్రసాదించబడినవని భావించవలెను. వాటిని అల్లాహ్ తఆలా

తన ఆమోదితుని గౌరవ, పలుకుబడి, ప్రతిభను బహిర్గతం చేయుటకు తన స్వంత జ్ఞానం నుండి ప్రసాదించెను. నేను వ్రాసిన ఈ నాలుగు పరీక్ష విధానాలు చాలా చక్కగా మరియు స్పష్టంగా ఉన్నాయి. వీటిని శ్రద్ధతో గమనించిన వ్యక్తి వివాదాల తీర్పునకు ఇంతకంటే చక్కటి, సులభమైన, మరో ఆధ్యాత్మిక పద్ధతి లేదని నిస్సందేహంగా ఒప్పుకొనును. ఈ పోటీలో నేను ఓటమికి గురైనచో నేను అసత్యుడనని స్వయంగా నేనే అంగీకారంను ముద్రిస్తామని ఒప్పుకొంటున్నట్లు వైభవోపేతుడైన అల్లాహ్ ప్రమాణం చేసి చెప్తున్నాను. తద్వారా నా అసత్యం గురించి మియాఁ నజీర్ హుసేన్ గారు మరియు షేఖ్ బటాల్వీ గారి అవిశ్వాస ఫత్వా జారీ చేయవలసిన అవసరం ఉండదు. ఇటువంటి పరిస్థితిలో నేను ప్రతి అవమానం, హేళన, అగౌరవంనకు గురగుతును, శిక్షకు అర్హుడనగుతును. నేను దేవుని తరపున కాదు, నా ప్రకటనలన్ని బూటకమని అదే సభలో నేను అంగీకరింతును. అల్లాహ్ ప్రమాణంగా దేవుడు ఇలా చెయ్యడని నేను నమ్ముతున్నాను, చూస్తున్నాను. అతడు ఎన్నడు నన్ను వృధా చేయడు. ఇప్పుడు పైన తెలుపబడిన ఉలమాలు (విద్యావంతులు) స్పష్టంగా, నిర్మొహమాటంగా నిరాకరించుట (ఒక వేల వారు నిరాకరించినచో) అన్యాయం పూర్తిగా అన్యాయం కావడమే కాక నా దృష్టిలో ఇప్పుడు వారు మౌనం పాటించినచో లేదా అస్పష్ట, కల్పిత సమాధానాలతో సరిపెట్టు కున్నచో వారి గురించి మేధావులు తప్పుగా భావింతురు. ఎందుకనగా ఇప్పుడు వారికి పోటీగా సత్య మనస్సుతో మైదానంలో నిలిచి ఉన్నాడు. కేవలం సాకులతో కుట్రపూరిత సమాధానమిచ్చినచో ఒక సత్యాన్వేషుడు, సత్య ప్రేమి ఇటువంటి సమాధానంను ఇష్టపడడు. న్యాయమూర్తులు దీనిని విచార దృష్టితో తిలకింతురు. తనను వాగ్దత్త మసీహ్ అని ప్రకటించుకొను వ్యక్తి స్వయంగా ఏకపక్షంగా ప్రజలు సంతృప్తి చెందే విధంగా ఎందుకు సంకేతం చూపించకూడదనే ఆలోచన ఒకరి మనసులో

కలుగవచ్చును. దీనికి సమాధానం ఏమనగా ప్రజలందరు విద్యావంతుల ను అనుసరిస్తారు. ఈ వ్యక్తి అవిశ్వాసుడు, దజ్జాల్ అని, ఎన్ని సంకేతాలు చూపించినా ఇతడు ఆమోదమునకు అర్హుడు కాడనే విషయాన్ని విద్యావంతులే తమ కరపత్రాల ద్వారా ప్రజలలో వ్యాపింపచేశారు. వాస్తవానికి షేఖ్ బటాల్వీ లుధ్యానా చర్చ తర్వాత ప్రచురించిన తమ ఒక పెద్ద కరపత్రంలో ఈ విషయాలను స్పష్టంగా వ్రాసెను. ఎంతో తిరస్కారం, గర్వంతో నా గురించి అతడిట్లు ప్రస్తావించెను. ఈ వ్యక్తి ఆకాశ సంకేతాలను ప్రదర్శించు ప్రకటన చేస్తాడు. ఇతని ప్రకటన వైపు దృష్టి సారించ కూడదు. ఎందుకనగా ఇబ్నె సయ్యాద్ కూడ సంకేతాలను ప్రదర్శించేవాడు. భవిషత్తులో దజ్జాల్ కూడ ప్రదర్శించును. కావున సంకేతాలను ఎలా నమ్మవచ్చును. ఈ మాటలను కూడ నేను వింటున్నాను, నా వ్యతిరేకుల కరపత్రాలను కూడ చదువుతున్నాను. నా ఏకపక్ష సంకేతాలను వారు అవమానంగా తిలకిస్తారు. కేవలం దుష్టత్వంలో ఇట్లంటారు. ఈ వ్యక్తి ఏదేని సత్య స్వప్నం చెప్పినచో లేదా ఏదేని దైవవాణిని వ్యక్తపరచినచో ఈ విషయాలలో గల విశిష్టతలేమి గలవు? అవిశ్వాసులకు కూడ సత్య స్వప్నాలు వస్తుంటాయి. ఇంతేకాక వారి దుఆలు కూడ కొన్ని సార్లు ఆమోదించబడతాయి. కొన్ని సార్లు భవిష్యత్తులో జరిగే ఏదో ఒక విషయం తెలుస్తుంది. ఈ విషయం మాకు కూడ ప్రసాదించబడెనని కొందరు ప్రమాణాలు చేసి చెప్తుంటారు. ఒక్క రూపాయితో ఒక యాచకుడు ధనికుడు కాలేడనే విషయం వారికి తెలియదు. కొంచెం కాంతితో మిణుగురు పురుగును సూర్యుడని అనలేము. కాని పోటీ లేనిదే వీరు ఏ విధంగాను అర్థం చేసుకోలేరు. పోటీకి తాము శక్తిహీనులైనచో పది, ఇరవై మంది అవిశ్వాసులను కూడ తమ వెంట కలుపుకొనే అనుమతి గలదు. సారాంశమేమనగా మౌల్వీలు ఏకపక్ష సంకేతాలను ఆమోదించ కుండా నన్ను అవిశ్వాసుడని ప్రకటిస్తున్నారు. నా సంకేతాలను మంత్రాలలో

పరిగణిస్తు లేదా అవమాన దృష్టితో చూస్తున్నారు. కావున ఏకపక్ష సంకేతాలతో ఫలితం ఎలా వెలువడును. ఇటువంటి మాటలతో ప్రజల మనసులు, చెవులు పూరించబడినందున వారెలా సంతృప్తి చెందగలరు. కాని విశ్వాస సంకేతాలను ప్రదర్శించు పరస్పర పోటీ ఎంతటి స్పష్టమైన, కాంతివంతమైనదనగా ఇందులో విద్యావంతులకు ఎలాంటి సాకు లభించదు. పోటీ సందర్భంలో సత్యం ఎంత స్పష్టంగా స్పష్టమగుననగా మరో పరిస్థితిలో సత్యం ఇలా స్పష్టం కాదు. ఒక వేల వీరు ఈ పోటీకి వెనుకడుగు వేసినచో మేము ఈ పోటీకి సిద్ధంగా లేమని, సంపూర్ణ విశ్వాసుల లక్షణాలు మాలో లేవని వీరు తమ తరపున ముద్రలు వేసి ఒక కరపత్రం ఏకగ్రీవంగా ముద్రించవలెను. ఈ వ్యక్తి అనగా నా సంకేతాలను చూసి నిస్సంకోచంగా స్వీకరిస్తామని ఒప్పుకుంటామని కూడ వారు వ్రాయవలెను. అంగీకరించాలని ప్రజలను కూడ ప్రోత్సహించ వలెను. ఇంకా ప్రకటనను కూడ ఒప్పుకుంటామని, అవిశ్వాస ఫత్వాల షైతానీ ప్రణాళికలను విడిచిపెడతామని, నన్ను సంపూర్ణ విశ్వాసునిగా భావింతురని కూడ వ్రాయవలెను. ఇటువంటి పరిస్థితిలో వైభవోపేతుడైన అల్లాహ్ దయానుగ్రహంతో ఏక పక్ష సంకేతాలను నిరూపింతును. సర్వశక్తి మంతుడైన అల్లాహ్ తమ సంకేతంను చూపించునని, తన దాసునికి సహాయకునిగా, తోడుగా ఉండునని, నిజంగానే తన వాగ్దానాలను పూర్తి చేయునని నేను ఆశిస్తున్నాను. సారాంశమేమనగా ఒక వేల వారు ఇటువంటి పత్రం ముద్రించనిచో పోటీయే మేలైన విషయం. తద్వారా మేము సంపూర్ణ విశ్వాసులమని, పెద్ద నాయకులమని, ఈ కాలంలో గొప్పవారమని, దైవవాణి, సువార్తవాణితో సత్కరించబడ్డామని, కాని ఈ వ్యక్తి అనగా నేను అవిశ్వాసుడనని, దజ్జాల్, శునకం కంటే హీనమనే భావన, అహంకారం మంచిగా మాయమైపోవును. ఈ పోటీతో మరో లాభమేమనగా మా తరపున ఏకపక్ష తీర్పుకు ఒక సుదీర్ఘ కాలం పట్టును.

కాని పోటీ జరిగినచో కొద్ది సమయంలోనే ఫలితం వెలువడును. ఈ పోటీ జరిగినచో స్వచ్ఛమైన విశ్వాసి ఎవరో మరియు అవిశ్వాసుల జీవితం ఎవరు గడుపుతున్నారో అనే వివాదం పరిష్కరించబడును. ఇది చాలా సులభమైన పద్ధతి మరియు దగ్గరి మార్గం. దీనితో వివాదం త్వరగా సమసిపోవును. అనగా వందలాది మైళ్ల దూరం ఒక్క అడుగుతోనే చేరుకో వచ్చును. వాస్తవమేమిటో అల్లాహ్ తఆలా ప్రకోపం త్వరగా చూపించును. ఈ పోటీ వలన కలిగే మరో ప్రయోజనమేమనగా ఇందులో ఇరుపక్షాలకు విమర్శించే అవకాశముండదు. అసత్య సాకులు, నెపములకు ఆస్కారం లేదు. కాని ఏకపక్ష సంకేతాల వలన అమాయక ప్రజలు సందేహాలకు, విమర్శలకు గురయ్యే అవకాశమున్నది. నా ద్వారా అనేక ఏకపక్ష సంకేతాలు నేటి వరకు నా తరపున వెలువడిన విషయం చాలా మందికి తెలుసు. వాటిని చూసిన వారు సజీవంగా ఉన్నారు. కాని సాక్ష్యాలను ప్రవేశపెట్టినను విద్యావంతులు (మౌల్వీలు) ఎన్నటికి స్వీకరించరు. ఈ విషయాలన్ని, నేను అవలంభించిన ఈ పద్ధతి కేవలం త్వరగా తీర్పు వెలువడుటకే అవలంభించాను. అలాగే వారి నోరు మూయించు భావంతో, వారికి మరో అవకాశం లేకుండా చేయుటకు, సంపూర్ణ సత్య మహిమను ప్రదర్శించు ఉద్ధేశంతో మరియు అల్లాహ్ తఆలా నన్ను తన వద్ద నుండి పంపినందున అతని ఈ సందేశంను అందించుటకు ఇలా చేశాను. వాస్తవానికి వారికి పోటీగా సంకేతాల పరంపర మొదటి నుండే కొనసాగుతుంది. కాని సత్సంఘములో ఉండే వ్యక్తి సత్యం, స్థిరత్వపు ఖచ్చితమైన నిబంధనను పాటించినచో తప్పక ఏదో ఒకటి దర్శించగలడు. భవిష్యత్తులో కూడ అల్లాహ్ తఆలా ఈ సంస్థను సంకేతరహితంగా విడిచి పెట్టడు, సహకరించకుండా సైతం విడిచిపెట్టడు. వ్యతిరేకులకు సాకులు లేకుండా చేయనంత వరకు మరియు దుష్టులలో పవిత్రులలో వ్యత్యాసం చూపించ నంత వరకు అతని పవిత్ర వాగ్దానాల ప్రకారం అతడు

తప్పకుండా సమయానుసారం తాజా తాజా సంకేతాలను ప్రదర్శించును. అతడు తన సంభాషణలో నా గురించి ఇట్లు వెల్లడించెను. ప్రపంచానికి ఒక హెచ్చరిక చేసేవాడు వచ్చెను. కాని ప్రపంచం అతణ్ణి స్వీకరించలేదు. కాని దేవుడు అతణ్ణి స్వీకరించును. అనంతరం ఎంతో గట్టి దాడులతో అతని సత్యాన్ని బహిర్గతపర్చును. ఆ దాడులు జరగకుండా ఆగునని నేనెన్నడు ఆశించను. కాని వాటిని బహిర్గతపర్చుట నా చేతిలో లేదు. ఓ ప్రియులారా! నేను సత్యవంతుడనని నేను మీకు నమ్మకం కలిగిస్తున్నాను. నిశ్చయంగా నమ్మండి. ఆకాశం నుండి దేవుడు ఒకరికి సహకరించ నంత వరకు ఇటువంటి సాహసం ఒకరు ఎన్నడు చూపించలేడు. అతడు ప్రపంచానికి పోటీగా నిలబడుతాడు. అతని అధికారంలో లేని విషయాల ను అతడు ప్రకటిస్తున్నాడు. ఇంతటి శక్తి, స్థిరత్వంతో అతను యావత్ ప్రపంచానికి పోటీగా స్వంతంగా నిలబడగలడా? ఇది సాధ్యం కానే కాదు. అతడు సర్వశక్తిమంతుడైన దేవుని శరణుతో, ఒక పరోక్ష హస్త సహాకారంతో నిలుస్తున్నాడు. ఆ దేవుని ఆధీనంలోనే మొత్తం భూమ్యాకాశాలు, ప్రతి ఆత్మ, ప్రతి శరీరం గలదు. కావున కండ్లు తెరవండి. ఏ దేవుడు నన్ను తన సంభాషణతో గౌరవించెనో అతడే నాకు ఈ శక్తి, స్థిరత్వం ప్రసాదించెను. అతని తరపుననే, అతని స్పష్టమైన ఆదేశంతోనే నాకీ ధైర్యం కలిగినది. నేను ఎటువంటి వ్యక్తులకు పోటీగా ఎంతో సాహసం, మనస్ఫూర్తిగా నిలకడగా నిలిచి ఉన్నానో వారి ప్రకటన ఇట్లు గలదు. మేమే విధేయతార్హులం, అరబ్ మాత్రమే కాక మిగతా యావత్ ప్రపంచానికి నాయకులం, దైవ సమీపులం. తమకు సువార్తవాణి, అందుతుందని, దైవ సంభాషణ ప్రకటన చేసిన సభ్యులు కూడ వారిలో ఉన్నారు. తమ ఊహపల్లకిలో దైవవాణి పరంగా నన్ను అవిశ్వాసి, నరకవాసి అని నిర్ణయిస్తున్నారు. అల్లాహ్ తఆలా సత్యుని మరియు అసత్యుని మధ్య తేడాను చేసి చూపించాలని, అతని హస్తం అబద్ధీకుణ్ణి పాతాళానికి

నెట్టివేయాలని, ఎవరిపై అతని దయ, కరుణ ఉన్నదో అతనికి అతడు సహకరించాలని, బలపర్చాలని అల్లాహ్ తఆలా అనుమతితో వారందరికి పోటీగా నేను మైదానంలో దిగినాను. కావున ఓ సోదరులారా! ఏ విషయం వైపు నేను మియాఁ నజీర్ హుసేన్ గారిని మరియు వారి జమాఅత్‌ను పిలుస్తున్నానో ఇది వాస్తవానికి నాకు వారికి మధ్య స్పష్టమైన తీర్మానం చేయగల పద్ధతి. అందుకే నేను ఈ మార్గంలో నిలిచి ఉన్నాను. ఆయా విద్యావంతుల దృష్టిలో నేను అవిశ్వాసున్ని, దజ్జాల్‌ను, అసత్యున్ని, షైతాన్‌చే మోసపోయిన వ్యక్తిని అయినచో నాకు పోటీగా నిలబడుటకు వీరెందుకు సంకోచిస్తున్నారు. పోటీ సందర్భంలో విశ్వాసులకే దైవ సహాయం లభిస్తుందని వారు పవిత్ర ఖుర్ఆన్‌లో చదవలేదా! వైభవంతుడైన అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు బోధించెను.

وَلَا تَهِنُوْا وَلَا تَحْزَنُوْا وَاَنْتُمُ الْاَعْلَوْنَ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ (ఆలె ఇమ్రాన్:3/140)

అనగా 'బలహీనతను కనబరచకుము, శోకింపకుము. మీరు విశ్వాసులైన చో మీ స్థితియే ఉన్నతముగా నుండును.' ఇంకా ఇట్లు సూచించెను.

وَلَنْ يَّجْعَلَ اللّٰهُ لِلْكٰفِرِيْنَ عَلَى الْمُؤْمِنِيْنَ سَبِيْلًا (అన్నిసా:4/142)

అనగా 'విశ్వాసులకు విరుద్ధముగా అల్లాహ్ అవిశ్వాసులకు విజయావ కాశములను ఎట్టి పరిస్థితిలో కల్పింపడు.' చూడండి! పోటీ సమయంలో అల్లాహ్ తఆలా విశ్వాసులకు విజయ శుభవార్త అందించాడు. దేవుడు స్వయంగా విశ్వాసికి సహాయ, సహాకారిగా ఉంటాడు, దేవుడు అసత్యునికి సహాయ, సహాకారిగా ఉండడనే విషయం విధితమే. కనుక ఎవనికి అల్లాహ్ తఆలా శత్రువుడిగా యారతాడో, అతను అసత్యుడని అల్లాహ్‌కు తెలుసు. ఇటువంటి అనర్హుడైన వ్యక్తి ఒక విశ్వాసునికి పోటీగా ఎలా విశ్వాస ప్రత్యేక లక్షణాలతో సత్కరించబడును. అల్లాహ్ తఆలా మిత్రులు, నిజమైన సువార్తవాణీల వారసులు, సంపూర్ణ విశ్వాసులని, ప్రపంచ నాయకులని కూడ చెప్పు కుంటున్న వారు పోటీ సందర్భంలో విశ్వాస సంకేతాలను

ఎలా కోల్పోగలరు, ఎంతో అవమానంగా వారి రహస్యాలు బయటపడగలవు, ఉద్ధేశపూర్వకంగా అల్లాహ్ తఆలా వారి మంచితనం, పుణ్య ఖ్యాతిని ఎలా గాయపరచగలడు. కాని దేవుని నుండి తిరస్కరించబడిన మరియు బటాల్వీ నాయకుని దృష్టిలో కుక్కల వలె, అవిశ్వాసుడు, దజ్జాల్ అయిన, మియాఁ నజీర్ హుసేన్ వ్యాఖ్యల ప్రకారం విశ్వాసరహితుడు, దురదృష్ట వంతుడు, నాస్తికుడు, అథమ ప్రాణి అయిన వ్యక్తిలో విశ్వాస సంకేతాలు ఎలా కనబడగలవు. పోటీ సందర్భంలో అల్లాహ్ తఆలా అతణ్ణే విజయవంతునిగా, సఫలీకృతునిగా చేయుట అసాధ్యం. పాఠకులారా! మీరే విశ్వాసంతో చెప్పండి. ఆకాశ, ఆధ్యాత్మిక సహాయం విశ్వాసులకు లభిస్తుందా లేక అవిశ్వాసులకా? సత్యం, అబద్ధంలో స్పష్టమైన తేడాను చూపించుటకు పోటీ తప్పనిసరి అని నేను ఈ మొత్తం ఉపన్యాసంలో నిరూపించాను.

تا سیہ روئے شود ہر کہ درو غش باشد

అనగా తద్వారా ప్రతి అసత్యుని ముఖం నల్లబడును. షేఖుల్ గారి మరియు వారి శిష్యుల దూషణల పట్ల చాలా సహనం పాటించాను. నేను ఇబ్బందికి గురి చేయబడినను తనను తాను అదుపుచేసుకున్నాను. ఇప్పుడు నేను దేవుని తరపున పంపబడినందున ఈ దైవ ఆహ్వానం వైపు షేఖుల్ గారిని మరియు వారి బృందంను పిలుస్తున్నాను. ఈ వివాదానికి స్వయంగా అల్లాహ్ తఆలా తీర్పు వెల్లడిస్తాడని నేను విశ్వసిస్తున్నాను. అతడు హృదయాల భావాలను, యదలోని పరిస్థితులను పరీక్షిస్తాడు. ఒకరి మనసును గాయపర్చు దౌర్జన్యాన్ని, బలవంతపు హింసను అతడు ఇష్టపడడు. అతడు స్వయంభువు. అతనితో భయపడేవాడే ధర్మబద్ధుడు. ఎవరైనా నన్ను కుక్క అన్నను లేదా అవిశ్వాసిపై, అవిశ్వాసి, దజ్జాల్ అని అరిచినను నా స్థాయికెలాంటి అవమానం జరగదు. యదార్థమేమనగా మానవుని గౌరవం ఏమియును లేదు. దేవుని కాంతి వెలుతురు పడ్డప్పుడు

గౌరవం లభిస్తుంది. అతడు నాతో తృప్తి చెందనిచో, అతని దృష్టిలో నేను ఒక కుక్క మాత్రం కాదు వెయ్యి కుక్కల కంటే హీనుణ్ని.

گرخدا ازبندۂ خوشنود نیست　　ہیچ حیوانے چو او مردود نیست
گرسگِ نفسِ دنی را پروریم　　ازسگانِ کوچہ ہا ہم کم تریم
اے خدا اے طالبان را رہنما　　ایکہ مہر تو حیاتِ روح ما
بر رضائے خویش کن انجام ما　　تا براید در دو عالم کام ما
خلق و عالم جملہ در شور و شراند　　طالبانت در مقام دیگر اند
آن یکے را نورمے بخشی بدل　　واں دِگر را می گزاری پابگل
چشم و گوش و دل زِ توگیرد ضیاء　　ذات تو سرچشمۂ فیض و ہُدا

అనగా (1) దాసునితో దేవుడు సంతోషంగా లేనిచో అతని వలె నీచమైన మరో జీవి లేదు.

(2) మనం మన నీచమైన మనసును సంరక్షించుటలో మాత్రమే నిమగ్నమై ఉన్నచో మనం వీధుల కుక్కల కంటే హీనమైన వారం.

(3) ఓ దేవుడా! అన్వేషకుల మార్గదర్శకుడా! ఓ అల్లాహ్! నీ ప్రేమయే మా ఆత్మ జీవితం.

(4) ఇరు లోకాలలో (ఇహపరలోకంలో) మా లక్ష్యం నెరవేరునట్లు నువ్వు రాజీ పడినప్పుడు మాకు మరణం నొసంగుము.

(5) ప్రపంచంలోని ప్రజలందరు అల్లరిలో నిమగ్నమై ఉన్నారు. కాని నీ అన్వేషకులు మరో స్థానంలో ఉన్నారు.

(6) వీరిలోని ఒకరి హృదయానికి నువ్వు కాంతి ప్రసాదిస్తావు మరొకనిని బురదలో చిక్కుకొనునట్ల చేస్తావు.

(7) కండ్లు, చెవులు, హృదయాలు నీతోటే కాంతిని పొందుతాయి. నీ ఉనికి మార్గదర్శనం, ప్రయోజనంనకు చెలిమి.

సారాంశమేమనగా సర్వ శక్తిమంతుడు, పవిత్రుడైన దేవుడే నాకు శరణం. నా పనులన్నిటిని నేను అతనికే అప్పగిస్తాను. దూషణలకు బదులుగా నేను దూషించదలచుకోలేదు. వాటి పట్ల ఏమియును చెప్పదలచుకోలేదు. ఒక్కరు మాత్రమే ఇట్లు చెప్పగలరు. విచారం! వీరు చిన్న విషయంను చాలా దూరం వరకు చేర్చారు. దేవుడు తాను తలచిన విధంగా చేయగలడని, తాను కోరిన వానిని అవతారునిగా పంపగలడని వీరు భావించలేదు. మానవుడు దేవునితో జగడమాడగలడా లేదా నువ్వు ఇలా ఎందుకు చేశావు అలా ఎందుకు చేయలేదని మనిషికి దేవుణ్ణి విమర్శించే హక్కు గలదా! ఒకరి శక్తి, స్వభావంను మరొకరికి ప్రసాదించు, ఒకరి రంగు, పరిస్థితిని మరొకరిలో కలిగించు, ఒకరి నామంతో మరొకరిని నామకరణం చేయు అధికారం అతనికి లేదా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విస్తృత శక్తిపై మానవునికి విశ్వాసమున్నచో నిస్సంకోచంగా అతడు ఈ మాటలకు ఇట్లు సమాధాన మిచ్చును. అవును! నిస్సందేహంగా వైభవోపేతుడైన అల్లాహ్‌కు ప్రతి విషయంపై అధికారం గలదు. తన మాటలను, తన భవిష్యవాణీలను తాను తోచిన విధంగా, పద్ధతిలో, విధానంలో పూర్తి చేయగలడు. ఓ శ్రోతలారా! మీరే ఆలోచించి చూడండి. ఈ కాలంలో అవతరించే ఈసా గురించి ఇస్రాయీల్ సంతతి వాడై, నాసిరి గ్రామ నివాసుడై, ఇంజీల్ పొందిన వాడై ఉండునని ఎక్కడైనా వ్రాసి ఉందా! దైవ గ్రంథం (పవిత్ర ఖుర్‌ఆన్) తర్వాత అత్యంత సరియైన పుస్తకంగా పేరు గాంచిన బుఖారీ పుస్తకంలో ఈ మాటలకు బదులుగా امامکم منکم (ఇమామకుమ్ మిన్‌కుమ్) అని వ్రాసి ఉంది. ఇలా హజ్రత్ మసీహ్ మరణంనకు సాక్ష్యమిచ్చెను. కండ్లు ఉన్న వారు చూడగలరు. న్యాయమూర్తులారా! ఆలోచించి సమాధానమివ్వండి. నిజంగానే శిలువలను ధ్వంసం చేయువాడు, జిమ్మీలను (ముస్లిం దేశంలో నివసిస్తున్న ఇతర మతస్తులను) హత్య చేయువాడు, పందులను వధించుటకు క్రొత్త ఆదేశం తెచ్చువాడు, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని కొన్ని ఆదేశాలను రద్దు

చేయువాడు ఒకప్పుడు అవతరించునని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడైనా వ్రాసి ఉందా! اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ (అల్ మాయిదహ్: 5/4) (అనగా నేడు నేను మీ ధర్మం ను సంపూర్ణం చేశాను.) సూక్తి మరియు حَتّٰى يُعْطُوا الْجِزْيَةَ عَنْ يَّدٍ (అత్తౌబహ్: 9/29) (వారు ఇష్టపూర్వకంగా పన్ను కట్టు వరకు) అప్పుడు రద్దు చేయబడును. నూతన దైవవాణి పవిత్ర ఖుర్ఆన్ సువార్తవాణిని రద్దు చేయును. ఓ ప్రజలారా! ముస్లిం సంతానం అనబడే వారా! పవిత్ర ఖుర్ఆన్‌కు శత్రువులుగా మారకండి. ఖాతమున్నబియ్యీన్ తర్వాత ప్రవక్తృత్వ వాణికి నూతన పరంపరను జారీ చేయకండి. మీరు ఎవరి సమక్షంలో ప్రవేశపెట్ట బడుతారో అతనితో భయపడండి. చివరికి నేను శ్రోతలకు సమాచారమివ్వ దలచినదేమనగా ఏ విషయాల వలన హజ్రత్ మౌల్వీ నజీర్ హుసేన్ గారు మరియు వారి సంస్థ అవిశ్వాస ఫత్వా ఇచ్చెనో, నా పేరు అవిశ్వాసుడు, దజ్జాల్ అని పెట్టెనో, నన్ను ఏ విధంగా దూషించెనో ఒక నాగరికత గల మనిషి పరజాతి వ్యక్తి గురించి వాటిని ఇష్టపడదు. ఆయా విషయాలు నా పుస్తకాలు తౌజీహ్ మరామ్, ఇజాలా ఔహామ్‌లో వ్రాయబడ్డాయని ప్రకటన చేయబడెను. విమర్శకు కారణమగుతున్న ఆయా విషయాలన్నిటిని త్వరలోనే ఒక సమగ్ర పుస్తకంలో వ్రాసి న్యాయమూర్తులకు నేను చూపిస్తాను. తద్వారా నేనే వాస్తవంగా ఇస్లాం విశ్వాసానికి విరుద్ధంగా వ్రాసినానా లేదా వారి కండ్లపైనే ముసుగు పడి ఉందా, వారి హృదయాలు మూతపడి ఉన్నా యా, జ్ఞాన ప్రకటనలున్నను వాస్తవంను గుర్తు పట్టలేక పోతున్నారా, అకస్మాత్తుగా తెగిపోయి నలు వైపులా వరద భీభత్సం సృష్టించి ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న వంతెన వలె వీరు మారినారా? స్పష్టమైపోవును. గుర్తుంచుకోండి చివరికి వీరు చాలా అవమానంతో తమ నోర్లు మూసుకుందురు. ఎంతో సిగ్గు, పరాభవంతో వీరు అవిశ్వాస ఫత్వాను వీడి భగ్గుమంటున్న అగ్నిపై నీళ్లు చల్లినట్లే వీరు చల్లబడిపోతారు. నచ్చచెప్పకముందే ఒక విషయంను అర్థం చేసుకొనుటలో, చెప్పకముందే విషయంను గ్రహించుటలోనే మానవుని

సర్వ ప్రతిభ, వివేకం, తెలివి తేటలు గలవు. తీవ్రంగా శ్రమించిన తర్వాత అర్థం చేసుకున్నచో ఎంత వరకు అర్థం చేసుకున్నట్లు! అవిశ్వాసిగా ప్రకటించిన, దూషించిన తర్వాత పశ్చాత్తాపం వ్యక్తపరిచే కాలం చాలా మందికి త్వరలోనే ఎదురగును. అపోహకు గురై, తప్పుగా భావించిన తర్వాత మరల మంచిగా భావింతురు. కాని ఆ మొదటి కాలానికి ఈ తర్వాతి కాలానికి ఎంతో వ్యత్యాసముండును.

*اکنوں ہزار عذر بیاری گناہ را　　مرشوی کردہ را نبود زیب دختری*

అనగా ఇప్పుడు మీరు పాపానికి వెయ్యి సాకులు పలుకుతున్నారు. వివాహరహిత అమ్మాయి వలె ఒక వివాహిత సాకులు తెలుపుట భావ్యం కాదు.

కావున ఓ నా ప్రియమైన జాతి! ఈ సమయాన్ని సదవకాశంగా భావించండి. ఈ శతాబ్దపు చివరలో భూమ్యాకాశాల దేవుడు ఎలాంటి ముజద్దిద్ (ఆధ్యాత్మిక సంస్కర్త)ను పంపకుండా ప్రపంచంలో అశాంతిని వ్యాపింప చేయుటకు దజ్జాల్‌ను పంపెననే మీ భావన సరైనది కాదు. ఓ జాతి! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని గౌరవించండి. వైభవోపేతుడైన దేవునితో భయపడుము, వరమును రద్దు చేయకుము.

غافل مشو گر عاقلی دریاب گر صاحبدلی　　شاید کہ نتواں یافتن دیگر چنیں ایام را

అనగా మీరు వివేకులైనచో కొంచెం తెలివితేటలను ప్రదర్శించండి. మీరు సహృదయులైనచో సత్యాన్ని అన్వేషించండి. ప్రస్తుత రోజు వలె తర్వాత మీరు ఇలాంటి అవకాశాన్ని పొందలేరు కావచ్చును.

وَالسَّلَامُ عَلٰى مَنِ اتَّبَعَ الْهُدٰى

అనగా సన్మార్గాన్ని అనుసరించినవారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

**సూచన:** దివి: 1891 డిశంబర్ 27వ తేదీన జుహ్ర్ నమాజ్ తర్వాత ఖాదియాన్‌లో గల ప్రధాన మస్జిద్‌లో ఒక పెద్ద సమూహంలో పైన వ్రాసిన పత్రికను మౌల్వీ అబ్దుల్ కరీం గారు సియాల్కోటి (సియాల్కోట్ వాస్తవ్యులు) చదివి వినిపించారు. అనంతరం అక్కడున్న సభికుల సమక్షంలో అన్జుమన్ (సమితి)లో సభ్యులుగా ఎవరెవరిని నియమించాలో, ఎలా కార్యాచరణ మొదలు పెట్టాలో అను ప్రతిపాదన ప్రవేశపెట్టబడెను. పైన ప్రస్తావించిన ఈ ప్రతిపాదన గురించి సమాలోచన చేయుటకు వచ్చిన సభికుల నామములు క్రింద పొందుపర్చబడుతున్నవి. వారు ఏకగ్రీవంగా ఇట్లు అభిప్రాయపడిరి. ప్రస్తుతం ఈ పత్రికను వెంటనే ముద్రించవలెను. వ్యతిరేకుల స్పందనను తెలుసుకున్న తర్వాత ఇరు పక్షముల సమ్మతితో సమితి సభ్యులను నియమించి, కార్యాచరణ ప్రారంభించవలెను. ఈ సభలో పాల్గొన్న గౌరవనీయుల పేర్లు ఇట్లు గలవు.

(1) మున్షి ముమహ్మద్ అరూడ గారు
కపూర్థల న్యాయమూర్తి కోర్టు నఖ్ను నవేస్

(2) మున్షి అబ్దుర్రహ్మాన్ గారు
ముహర్రిర్ జర్నేలీ కోర్టు కపూర్థల

(3) మున్షి ముహమ్మద్ హబీబుర్రహ్మాన్ గారు కపూర్థల నాయకులు

(4) మున్షి జఫర్ అహ్మద్ గారు
అపీల్ రైటర్ కపూర్థల

(5) మున్షి ముహమ్మద్ ఖాన్ గారు
అహల్‌మద్ ఫౌజ్దారీ కపూర్థల

(6) మున్షి సర్దార్ ఖాన్ గారు
కాన్స్‌టేబుల్ కోర్టు కపూర్థల

(7) మున్షి ఇమ్దాద్ అలీ ఖాన్ గారు
విద్యాశాఖ గుమాస్తా

(8)మౌల్వీ ముహమ్మద్ హుసేన్ గారు
కపూర్థల

(9) హాఫిజ్ ముహమ్మద్ అలీ గారు
కపూర్థల

(10) మున్షి ఖుదా బఖ్ష్ గారు
అతాలీక్ నవాబ్ మాలియర్ కోట్ల

(11) మున్షి రుస్తమ్ అలీ గారు
డిప్యూటి ఇన్స్‌పెక్టర్ రైల్వే పోలీస్ లాహోర్

(12) డిప్యూటి హాజీ సయ్యద్ ఫతహ్ అలీ షాహ్ గారు డిప్యూటి కలెక్టర్ నదల శాఖ

(13) హాజీ ఖ్వాజా ముహమ్మదుద్దీన్ గార
లాహెూర్ నాయకులు

(14) మియాం ముహమ్మద్ చట్టు గారు
లాహెూర్ నాయకులు

(15) ఖలీఫా రజ్బుద్దీన్ గారు
లాహెూర్ నాయకులు

(16) మున్షి షంసుద్దీన్ గారు
లాహెూర్ పరీక్షల కార్యాలయ గుమాస్తా

(17) మున్షి తాజ్‌దీన్ గారు
లాహెూర్ పరీక్షల కార్యాలయ అకౌంటెంట్

(18) మున్షి నబీ బఖ్ష్ గారు
లాహెూర్ పరీక్షల కార్యాలయ అకౌంటెంట్

(19) హాఫిజ్ ఫజల్ అహ్మద్ గారు
లాహెూర్ పరీక్షల కార్యాలయ అకౌంటెంట్

(20) మౌల్వీ రహీముల్లాహ్ గారు
లాహెూర్

(21) మున్షి గులాం హుసేన్ గారు
ఇమామ్ మస్జిద్ గప్టీ లాహెూర్

(22) మున్షి అబ్దుర్రహ్మాన్ గారు
లోకో కార్యాలయ లాహెూర్ గుమాస్తా

(23) మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు
మస్జిద్ చీనియా లాహెూర్

(24) మున్షి కరమ్ ఇలాహీ గారు
లాహెూర్

(25) సయ్యద్ నాసిర్ షాహ్ గారు
సబ్ ఓవర్‌సీర్

(26) హాఫిజ్ ముహమ్మద్ అక్బర్ గారు
లాహెూర్

(27) మౌల్వీ గులాం ఖాదిర్ గారు ఫసీహ్
యజమాని, నిర్వహకులు పంజాబ్ ప్రెస్,
మున్సిపల్ కమిషనర్ సియాల్కోట్

(28) మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు
సియాల్కోటీ

(29) మీర్ హామిద్ షాహ్ గారు
అహల్‌మద్ మఆఫియాత్ సియాల్కోట్

(30) మీర్ మహ్‌మూద్ షాహ్ గారు
నకల్ నవేస్ సియాల్కోట్

(31) మున్షి ముహమ్మద్ దీన్ గారు
మాజీ గిర్దావర్ సియాల్కోట్

(32) హకీమ్ ఫజ్లుద్దీన్ గారు
భేర నాయకులు

(33) మియాం నజ్మద్దీన్ గారు
భేర నాయకులు

(34) మున్షి అహ్మదుల్లాహ్ గారు
మహెల్దార్ పర్మిట్ శాఖ జమ్ము

(35) సయ్యద్ ముహమ్మద్ షాహ్ గారు
జమ్ము నాయకులు

(36) మిస్త్రి ఉమ్రుద్దీన్ గారు
జమ్ము

(37) మౌల్వీ నూరుద్దీన్ గారు
జమ్ము రాష్ట్ర ప్రత్యేక వైద్యులు

(38) ఖలీఫా నూరుద్దీన్ గారు
జమ్ము పాత్రికేయులు

(39) ఖాజీ ముహమ్మద్ అక్బర్ గారు
మాజీ తహసీల్దార్ జమ్ము

(40) షేఖ్ ముహమ్మద్ జాన్ గారు
రాజా అమర్ సింగ్ వజీరాబాద్ గారి ఉద్యోగి

(41) మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ గారు
జమాల్‌పూర్ ఉపాధ్యాయులు

(42) షేఖ్ రహ్మతుల్లాహ్ గారు
మున్సిపల్ కమిషనర్ గుజ్రాత్

(43) షేఖ్ అబ్దుర్రహ్మాన్ గారు బి.ఏ.
గుజ్రాత్

(44) మున్షి గులాం అక్బర్ గారు యతీమ్
లాహొూర్ పరీక్షల కార్యాలయ గుమాస్తా

(45) మున్షి దోస్త్ ముహమ్మద్ గారు
సార్జంట్ పోలీస్ జమ్ము

(46) ముఫ్తి ఫజ్లుర్రహ్మాన్ గారు
జమ్ము నాయకులు

(47) మున్షి గులాం ముహమ్మద్ గారు
వల్దు మౌల్వీ దీన్ ముహమ్మద్ లాహొూర్

(48) సాయీన్ షేర్ షాహ్ గారు
మజ్జూబ్ జమ్ము

(49) సాహిబ్జాద ఇఫ్తికార్ అహ్మద్ గారు
లుధ్యానా

(50) ఖాజీ ఖ్వాజా అలీ గారు
గుత్తేదార్ షిక్రమ్ లుధ్యానా

(51) హాఫిజ్ నూర్ అహ్మద్ గారు
టెక్స్‌టైల్ మిల్లు యజమాని లుధ్యానా

(52) షహ్‌జాదా హాజీ అబ్దుల్ హమీద్ గారు
లుధ్యానా

(53) హాజీ అబ్దుర్రహ్మాన్ గారు
లుధ్యానా

(54) షేఖ్ షహాబుద్దీన్ గారు
లుధ్యానా

(55) హాజీ నిజాముద్దీన్ గారు
లుధ్యానా

(56) షేఖ్ అబ్దుల్ హఖ్ గారు
లుధ్యానా

(57) మౌల్వీ మెహెక్కుద్దీన్ గారు
ముక్తార్ అమృత్సర్

(58) షేఖ్ నూర్ అహ్మద్ గారు
రియాజ్ హింద్ ప్రెస్ అమృత్సర్ యజమాని

(59) మున్షి గులాం ముహమ్మద్ గారు
లేఖకుడు అమృత్సర్

(60) మియాఁ జమాలుద్దీన్ గారు
సేఖ్వా గ్రామ నివాసులు

(61) మియాఁ ఇమాముద్దీన్ గారు సేఖ్వా

(62) మియాఁ ఖురైద్దీన్ గారు సేఖ్వా

(63) మియాఁ ముహమ్మద్ ఈసా గారు
నౌషెహ్‌ర్ ఉపాధ్యాయులు

(64) మియాఁ చరాఘ్ అలీ గారు
థ గులాం నబీ నివాసులు

(65) షేఖ్ షహాబుద్దీన్ గారు
థ గులాం నబీ నివాసులు

(66) మియా అబ్దుల్లాహ్ గారు
సోహల్ నివాసులు

(67) హాఫిజ్ అబ్దుర్రహ్మాన్ గారు
సూహియాన్ నివాసులు

(68) దారోగ నిమత్ అలీ గారు
హాష్మీ అబ్బాసీ బటాల్వీ

(69) హాఫిజ్ హామిద్ అలీ గారు
మిర్జా గారి ఉద్యోగి

(70) హకీమ్ జాన్ ముహమ్మద్ గారు
ఇమామ్ మస్జిద్ ఖాదియానీ

(71) బాబూ అలీ ముహమ్మద్ గారు
బటాలా నాయకులు

(72) మిర్జా ఇస్మాయిల్ బేగ్ గారు
ఖాదియానీ

(73) మియాఁ బుడ్డె ఖాన్ గారు
నంబర్‌దార్ భేరీ

(74) మిర్జా ముహమ్మద్ అలీ గారు
పట్టి నాయకులు

(75) షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు
వల్దు హాజీ గులాం ముహమ్మద్ గారు బటాలా

## డాక్టర్ జగన్నాథ్ గారు జమ్ము రాష్ట్ర ఉద్యోగికి ఆకాశ సంకేతముల వైపు ఆహ్వానం

నా వినమ్రులైన మిత్రులు, దైవ నిమిత్త స్నేహితులు, నా సోదరులు హజ్రత్ మౌల్వీ హకీమ్ నూరుద్దీన్ గారు దైవ ప్రీతిని పొందుటకు శ్రామికులైన, జమ్ము ప్రభుత్వ ఉద్యోగి, వైద్యులు ఒక ఉత్తరం 1892 జనవరి 7వ తేదీన నాకు పంపారు.(1) దానిలోని కొంత భాగం ఇచట వ్రాయబడుతుంది. అదిట్లు గలదు. నేను అనగా నూరుద్దీన్ సవినయంతో ఈ కాలపు మసీహ్ అయిన

(1) **సూచన:** అభిమానంతో కూడిన మౌల్వీ గారి ఉత్తరంలోని కొన్ని వాక్యాలను ఇచట వ్రాస్తున్నాను. శ్రద్ధతో పఠించవలెను. తద్వారా అల్లాహ్ తఆలా కృపానుసారం ఎంత మేరకు సంపూర్ణ, సత్యమైన నమ్మకం వారికి ప్రసాదించబడెనో తెలుస్తుంది. ఆ →

హజ్రత్ గారికి వ్రాయునది ఏమనగా అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. నేనెంతో వినమ్రతతో వేడుకొనునది ఏమనగా ఇంతకు ముందు నేను మీకు ఒక ఉత్తరం వ్రాశాను. దాని తర్వాత ఇక్కడ జమ్ములో ఒక విచిత్రమైన అమర్యాదతో కూడిన ఒక వార్త వ్యాపించినది. దానిని నేను కొంత వివరంగా వ్రాయదలచితిని. డాక్టర్ జగన్నాథ్ పోటీ నుండి తప్పు కున్నారని తమరు ఇజాలా ఔహామ్ అనే తమ పుస్తకంలో పేర్కొన్నారు. ఈ విషయం గురించి తెలిసినవారితో ఇప్పుడు డాక్టర్ గారిట్లు తెలిపారు. ఇంకుతో వ్రాయబడిన ఈ విషయంను ఎర్రటి ఇంకు గల కలముతో చెరిపి వేయండి. నేను ఏమాత్రం తప్పుకోలేదు. ఎలాంటి ప్రత్యేక సంకేతంను కోరలేదు. మృతున్ని బ్రతికించాలని ఇలాగే ఎండిన వృక్షం పచ్చగా మారాలని కోరలేదు. అనగా ఫలానా అనేది నిర్ణయించ కుండా మానవ శక్తిని మించిన ఏదేని ఒక సంకేతంను నేను కోరుతున్నాను.

---

వాక్యాలు ఇట్లు గలవు. "గొప్ప వారైన మిర్జా గారు! మీ పాదాల వద్ద నాకు చోటు ప్రసాదించండి. అల్లాహ్ ప్రీతిని ఆశిస్తున్నాను. అతడు రాజీ పడే విధంగా సిద్ధం కాగలను. మీ లక్ష్యం కొరకు మానవ రక్తం అవసరమున్నచో ఈ విధేయుడు (కాని మానవ అభిమాని) ఇందుకు పనికి రావాలని కోరుతున్నాను. అతని మాట ముగిసినది. అల్లాహ్ వారికి ప్రతిఫలము నొసంగు గాక!" హజ్రత్ మౌల్వీ గారు ఎంతో నిరాడంబరత, మర్యాద, త్యాగ, ధనం, గౌరవం, శ్రమతో ఇందుకు సిద్ధంగా ఉన్నారు. వారు మాట్లాడడం లేదు. వారి ఆత్మ మాట్లాడుతుంది. వరప్రదాత అయిన దేవుడు మనకు ఇచ్చిన దానిని మనం అతనికి ఇరిగి ఇచ్చినప్పుడు లేదా తిరిగి ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నప్పుడే మనం నిజమైన దాసులం అనబడగలం. మన ప్రాణం అతని న్యాసం. అతడిట్లు సూచించెను. تُؤَدُّوا الْاَمٰنٰتِ اِلٰٓى اَهْلِهَا (అన్నిసా: 4/59) అనగా న్యాసములను అర్హులైన వారికి అందజేయుము.

سر کہ نہ در پائے عزیزش رود    بارِ گران ست کشیدن بدوش

అనగా ప్రియుని పాదాలలో వంగని తల నిజంగానే భుజాలపై ఒక భారం. **సమాప్తం:**

ఇచట పాఠకుల కొరకు స్పష్టం చేయునదేమనగా ఇంతకు ముందు గౌరవనీయ ఈ డాక్టర్ గారు తమ ఒక ఉత్తరంలో సంకేతాలను ప్రత్యేకిస్తు కోరిరి. ఉదా॥ మృతులను బ్రతికించుట మొదలగునవి. ఇందుకు బదులుగా వారికిట్లు తెలుపబడెను. ప్రత్యేకించుట సబబు కాదు, ఎందుకనగా అల్లాహ్ తఆలా తన సంకల్పం, తన వివేకాల ప్రకారం సంకేతంను వెల్లడిస్తాడు. మానవ శక్తికి అతీమైన దానినే సంకేతం అంటారు. కనుక ప్రత్యేకించే అవసరమేముంది. ఏదేని ఒక సంకేతంను పరీక్షించుటకు మానవ శక్తులలో దాని ఉదాహరణ లభించకపోవడమే సరిపోతుంది. ఈ ఉత్తరానికి డాక్టర్ గారు ఎలాంటి సమాధానమివ్వలేదు. ఇప్పుడు డాక్టర్ గారు మరల సంకేతంను సందర్శించుటకు కోరికను తెలిపిరి. ఇంతకు ముందటి షరతును వీడి దయ చేసిరి. ఏదేని ఒక సంకేతం బహిర్గతం కావాలనే కోరికను వెల్లడించిరి. కాని అది మానవ శక్తికి అతీతమై ఉండవలెను. కావున నేడు 11 జనవరి 1892వ తేదీ, సోమవారం రోజున డాక్టర్ గారికి మరల సత్యాహ్వానంగా ఒక ఉత్తరం రిజిస్టరీ చేయించి పంపబడెను. అందులోని వ్యాసమిట్లు గలదు. ప్రత్యేకించని ఏదేని సంకేతంను మీరు దర్శించిన తర్వాత సహృదయంతో ముస్లిం అగుటకు సిద్ధంగా ఉన్నచో క్రింద సూచన☆ లో తెలుపబడిన పత్రికలలో ప్రమాణం చేసి తమ తరపున ఇట్లు ప్రచురించవలెను. నా పేరు ఫలానా కాగా నా తండ్రి పేరు ఫలానా, నివాసం ఫలానా నగరం మరియు జమ్ము ప్రభుత్వంలో నేను డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాను. ఇచట నేను మనస్పూర్తిగా సదుద్ధేశంతో సత్యాన్వేషణ కొరకు సహృదయంతో అంగీకరిస్తున్నదేమనగా ఇస్లాంను బలపర్చు ఏదేని సంకేతంను నేను దర్శించిన పిదప దాని ఉదాహరణను ప్రదర్శించుటలో నేను విఫలమైనచో,

☆ పంజాబ్ గజెట్ సియాల్కోట్, రిసాలా అన్జుమన్ హిమాయతె ఇస్లాం లాహొూర్, నాజిముల్ హింద్ లాహొూర్, అఖ్బారె ఆమ్ లాహొూర్ మరియు నూర్ అఫ్షాం లుధ్యానా. **సమాప్తం.**

మానవ శక్తులలో దాని ఉదాహరణను ఆ సంకేతంతో కూడిన వైభవాలను చూపించలేకపోయినచో తక్షణమే నేను ఇస్లాంను స్వీకరిస్తాను. ఈ ప్రకటన, అంగీకారంను ప్రచురించవలసిన అవసరమేమున్నదనగా స్వయంగా పరిశుభ్రుడు, సంపూర్ణ జీవనుడైన అల్లాహ్ తఆలా ఆటవిడుపుగా ఏదేని సంకేతంను ప్రదర్శించడు. మానవుడు సంపూర్ణ విధేయత, మార్గదర్శన ఉద్దేశంతో అతణ్ణి ఆశ్రయించనిదే అతడు దయానుగ్రహంతో కరుణించడు. ప్రచురణతో వినమ్రత, దృఢ సంకల్పం రుజువగుతుంది. నేను అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు ఇటువంటి సంకేతాల ప్రదర్శనకు ఒక సంవత్సర కాల వాగ్దానంను ప్రకటించి ఉన్నాను. కావున అదే గడువు డాక్టర్ గారి కొరకు నియమించబడును. సత్యాన్వేషుని కొరకు ఇదేం పెద్ద గడువు కాదు. నేను విఫలమైనచో నా స్థోమత ప్రకారం డాక్టర్ గారు నాకు ఎటువంటి శిక్ష లేదా జరిమానా విధించినను నాకు ఆమోదయోగ్యమే. నేను పరాజయం పాలైనచో మరణ శిక్ష విధించినను నాకెలాంటి అభ్యంతరముండదు.

ہماں بہ کہ جاں در رہِ او فشانم
جہاں را چہ نقصاں اگر من نمانم

అనగా అతని పాదాలలో నా ప్రాణంను అంకితం చేయడమే ఉత్తమం. నేను లేకున్నచో ప్రపంచానికి నష్టమేమిటి?

وَالسَّلَامُ عَلٰی مَنِ اتَّبَعَ الْهُدٰی

అనగా సన్మార్గాన్ని అనుసరించినవారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

ప్రకటనకర్త, ప్రకాశకుడు

**మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ** అల్లాహ్ అతణ్ణి క్షమించు గాక

11 జనవరి 1892

# న్యాయమూర్తులు గమనించవలసిన విషయం

హృదయపు కండ్లు మూసుకుపోయినప్పుడు శారీరక కండ్లు మాత్రమే కాక మొత్తం ఇంద్రియాలు కూడ మూసుకుపోతాయనే విషయం పూర్తిగా సత్యమైన విషయమే. అలాంటప్పుడు మానవుడు చూస్తున్నను చూడలేక పోతాడు, వింటున్నను వినలేకపోతాడు. అర్థం చేసుకున్నను అర్థం చేసుకోలేక పోతాడు. నాలుకపై సత్యము వెలువడదు. మన మూర్ఖులైన మౌల్వీలు ఎంతో తెలివివంతులనిపించుకున్నను అసూయ వలన ఎంతటి అమాయకత్వంలో మునిగిపోయారో చూడండి! తుదకు ధార్మిక శత్రువుల వలె అభాండాలు మోపుతున్నారు. ఒకరు నా గురించి ఇట్లు వ్రాశారు. తమ కుమారుని గురించి అతడు చాలా ఉన్నతుడగునని ఒక దైవవాణి వార్తను తెలిపి ఉండిరి. కాని అతడు కొన్ని నెలలు మాత్రమే జీవించి మృతి చెందాడు. ఇటువంటి మాటలు మాట్లాడుతున్నప్పుడు తొందరపడే ఈ మౌల్వీలకు لَعۡنَتُ اللّٰہِ عَلَی الۡکٰذِبِیۡنَ (ఆలెఇమ్రాన్: 3/62) అనగా అబద్ధములాడు వారిని అల్లాహ్ తఆలా శపించు గాక! అనే సూక్తి ఎందుకు గుర్తుకు రాదో నాకు ఆశ్చర్యం కలుగుతుంది. అకస్మాత్తుగా తమ అంతర్గత కుష్టువ్యాధిని, ఇస్లాం శత్రుత్వంను ఎందుకు చూపించడం మొదలు పెట్టారో తెలియదు. నా ఏ సువార్తవాణిలో మృతి చెందిన బాలుడే వాస్తవానికి ఆ వాగ్దత్త బాలుడని వ్రాయబడెనో కొంచమైనా సిగ్గుంటే నిరూపించవలెను. దైవవాణిలో ఇటువంటి ఒక బాలుడు జన్మించునని సూత్రపాయంగా ఒక వార్త తెలుపబడెను. అల్లాహ్ తఆలా తన ఏదేని సువార్తవాణిలో ఫలానా బాలుడు ఈ భవిష్యవాణికి అర్హుడని సంజ్ఞ చేయలేదు. యదార్థమేమనగా ఫిబ్రవరి 1886 నాటి కరపత్రంలో ఈ భవిష్యవాణి ఇట్లు గలదు. కొందరు కుమారులు చిన్న వయసులో కూడ

మృతి చెందుదురు. కావున ఈ బాలుడు మృతి చెందడంతో ఒక భవిష్యవాణి పూర్తి అయినదా లేక ఏదేని ఒక భవిష్యవాణి అసత్యమైనదని తేలినదా. ఇప్పుడు కర్తవ్యరూపంలో తెలియచేస్తున్నాను. మనం మన ఆలోచనతో తమ ఒక కుమారుని గురించి ఇతడే ఆ వాగ్దత్త బాలుడని ఊహించుకున్న తర్వాత మన ఆలోచన పొరపాటని తేలినను ఇందులో సువార్తవాణి తప్పేముంది. ప్రవక్తల ఆలోచనలలో ఇందుకు ఉదాహరణ లేదా! ఒకవేల మేము మృతి చెందిన బాలుని గురించి స్పష్టమైన విషయంతో ఏదేని సువార్తవాణి నా పుస్తకంలో వ్రాసినచో దానిని ప్రవేశ పెట్టండి. అబద్ధమాడుట మరియు మలినము తినుట రెండు సమానమే. మలినము తినే అభిరుచి వీరికెక్కడి నుండి వచ్చిందో ఆశ్చర్యం కలుగుతుంది. ఇప్పటి వరకు వందలాది సువార్తవాణీలు కార్యరూపం దాల్చి పూర్తి అయినవి. అవి అనేక మందికి తెలుపబడెను. కాని ఈ మౌల్వీలు ఇస్లాం పట్ల కొంచమైనా సానుభూతి చూపుతు ఒక్క దానిని కూడ ప్రస్తావించలేదు. భారత దేశం, పంజాబ్‌ను సందర్శించు దిలీప్ సింగ్ ఉద్దేశం నెరవేరక పోవడంను వందలాది మందికి ముందస్తుగానే వినిపించబడెను. పండిత్ దయానంద్ మృత్యువు గురించి అతడు మరణించక ముందే కొన్ని నెలల క్రితం కొందరు హిందువులకు సమాచారమివ్వబడెను. మొదటి కుమారుని తర్వాత జన్మించిన ఈ బాలుడు బషీరుద్దీన్ మహ్మూద్ ఇతని పుట్టుక గురించి ఒక కరపత్రంలో పుట్టక ముందే వార్త ప్రచురించబడెను. సర్దార్ ముహమ్మద్ హయాత్ ఖాన్ ఉద్యోగం నుండి తొలగించబడిన కాలంలో మరల ఉద్యోగంలో చేరుననే వార్త ప్రజలకు వినిపించబడెను. హుష్యార్ పూర్ నాయకులు షేక్ మెహెర్ అలీ గారు ఆపదలో చిక్కుకుంటారని ముందస్తుగానే తెలుపబడెను. వారి నిర్దోషిత్వ వార్త ముందస్తుగానే వారికి మాత్రమే కాక వందలాది మందికి స్పష్టంగా తెలుపబడెను. సాక్ష్యులు గల ఇటువంటి వందలాది సంకేతాలున్నాయి. ఈ ధార్మికులైన మౌల్వీలు

ఎన్నడైనా ఈ సంకేతాల పేరైనా పలికినారా. ఎవరి హృదయంను అల్లాహ్ తఆలా మూసివేయునో అతని హృదయంను మరెవరు తెరువగలరు. ఇప్పటికి వీరు గుర్తుంచుకోగలరు. వీరి శత్రుత్వంతో ఇస్లాంకు ఎలాంటి నష్టం వాటిల్లదు. కీటకాల వలె వీరు స్వయంగా మరణింతురు. కాని ఇస్లాం కాంతి రోజు రోజుకు ప్రగతి సాధించును. ఇస్లాం కాంతి ప్రపంచం లో వ్యాపింపచేయాలని అల్లాహ్ తఆలా సంకల్పించాడు. ఇస్లాం శుభాలు ఇప్పుడు ఈగల స్వభావికులైన ఈ మౌల్వీల నోటివాదనలతో ఆగలేవు. అల్లాహ్ తఆలా నన్ను ఉద్ధేశించి స్పష్టమైన పదాలలో ఇట్లు ఉపదేశించాడు.

اَنَا الْفَتَّاحُ اَفْتَحُ لَكَ۔ تَرٰى نَصْرًا عَجِيْبًا وَّ يَخِرُّوْنَ عَلَى الْمَسَاجِدِ۔ رَبَّنَا اغْفِرْلَنَآ اِنَّا كُنَّا خَاطِئِيْنَ۔ جَلَابِيْبُ الصِّدْقِ۔ فَاسْتَقِمْ كَمَآ اُمِرْتَ۔ اَلْخَوَارِقُ تَحْتَ مُنْتَهٰى صِدْقِ الْاَقْدَامِ۔ كُنْ لِلّٰهِ جَمِيْعًا وَّ مَعَ اللّٰهِ جَمِيْعًا۔ عَسٰى اَنْ يَّبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُوْدًا۔

అనగా నేను విజయదాతను నీకు విజయాన్ని అందిస్తాను. ఒక విచిత్ర సహాయంను నువ్వు తిలకించెదవు. కొందరు తిరస్కృతులు అనగా ఎవరి అదృష్టంలో సన్మార్గమున్నదో వారిట్లు పలుకుతు సాష్టాంగాలలో పడుదురు. ఓ మా పోషకుడా! మా పాపములను క్షమించుము. మేము తప్పుదారిలో ఉంటిమి. సత్యానికి దర్పణమైన వీరు ప్రత్యక్షమగుదురు. కావున నీకు ఆదేశం ఇవ్వబడినట్లు స్థిరత్వంను పాటించుము. మహిమలు అనగా అద్భుతాలు అత్యంత సత్యమైన దశలో బహిర్గమైతాయి. దేవుని కొరకు నువ్వు మొత్తం త్యాగమగుము, నువ్వు పూర్తిగా దేవుని వెంట నుండుము. నువ్వు ప్రశంసలను అందుకునే స్థాయికి దేవుడు నిన్ను చేర్చుతాడు. మరొక సువార్త వాణిలో కొన్ని సార్లు పదే పదే కొన్ని పదాల మార్పులతో

ఇట్లనెను. నేను నీకు గౌరవమిత్తును, పెంచుదును, నీ జ్ఞాపకాలకు నేను శుభం కలిగింతును. ఎంత వరకనగా చక్రవర్తులు నీ వస్త్రాల నుండి శుభంను అన్వేషింతురు. ఇప్పుడు ఓ మౌల్వీలారా! ఓ పిసినారులారా! శక్తి ఉన్నచో దేవుని ఈ భవిష్యవాణీలను అడ్డుకొని చూడండి! అన్ని రకాల మోసాలకు తెరలేపండి. ఎటువంటి కుట్రను వదిలి పెట్టకండి. అనంతరం చూడండి! దేవుని హస్తం విజయం సాధిస్తుందా లేక మీరు విజయులైతారా.

وَالسَّلَامُ عَلٰى مَنِ اتَّبَعَ الْهُدٰى

అనగా సన్మార్గాన్ని అనుసరించినవారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

హెచ్చరిస్తున్న ఉపదేషకుడు

మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

# మీర్ అబ్బాస్ అలీ గారు లుధ్యానా నివాసులు

چو بشنوی سخن اہل دل مگو کہ خطاست     سخن شناس نۂ دلبرا خطا اینجا است

అనగా నువ్వు ఏదేని విజ్ఞానంను విన్నప్పుడు ప్రజలు హృదయపూర్వకంగా అంగీకరిస్తారు. అదొక తప్పిదమని అనకుము. ఓ నా గౌరవనీయుడా! సత్యమైన పదాన్ని ప్రశంసించకపోవడమే అసలైన తప్పిదం.

ఇజాలా ఔహామ్ అనే పుస్తకంలో 790వ పుటలో ప్రశంసమైన రీతిలో ప్రస్తావిస్తు బైఅత్ చేసిన వారి పట్టికలో నేను వ్రాసిన మీర్ గారే వీరు. విచారమేమనగా సందేహాలు కల్పించే కొందరు వ్యక్తుల అపోహాల వలన వీరు తీవ్ర తప్పిదానికి గురి కావడమే కాక శత్రువుల పక్షంలో చేరారు. వారి గురించి اَصۡلُهَا ثَابِتٌ وَّفَرۡعُهَا فِى السَّمَآءِ సువార్తవాణి అందెనని కొందరు ఆశ్చర్య పడుదురు. దీనికి సమాధానమేమనగా సువార్తవాణి అర్థం ఇతని వేరు (గట్టిగా పాతుకొని) స్థిరముగా వుండును దాని (ప్రతి) కొమ్మ ఆకాశపు ఎత్తునకు ఎదుగునని మాత్రమే. వారు తమ స్వభావరీత్యా ఏ విషయంలో గట్టిగా ఉన్నారనే వివరణ ఆ దివ్యవాణిలో లేదు. మానవునిలో ఏదేని ఒక స్వభావిక విశిష్టత ఉంటుందని, దానిపై అతడు ఎల్లప్పుడు గట్టిగా, స్థిరంగా ఉంటాడనే విషయంలో సందేహం లేనే లేదు. ఒక అవిశ్వాసుడు అవిశ్వాసం నుండి ఇస్లాం వైపు మారినప్పుడు అతడు స్వభావిక విశిష్టతను తన వెంట తీసుకొని వస్తాడు. అనంతరం ఇస్లాం నుండి అవిశ్వాసం వైపు వెళ్లినచో ఆ స్వభావిక విశిష్టతను మరల తన వెంట తీసుకెళ్తాడు. ఎందుకనగా అల్లాహ్ గుణం, అల్లాహ్ ప్రాణులలో మార్పు, చేర్పు ఉండదు. వివిధ మానవులు వివిధ రకాల గనుల మాదిరిగా ఉంటారు. ఒకరు బంగారు గని వలె, మరొకరు వెండి గని వలె, మరొకరు

ఇత్తడి గని వలె ఉంటారు. కనుక మీర్ గారిలో ఉన్న మార్పునకు గురికాని ఏదేని స్వభావిక విశిష్టత ప్రస్తావన ఈ సువార్తవాణిలో ఉన్నచో ఆశ్చర్యం కాదు. ఎందుకనగా ముస్లింలలో మాత్రమే కాదు అవిశ్వాసులలో కూడ కొన్ని స్వభావిక విశిష్టతలుంటాయనే విషయం నిస్సందేహంగా అంగీక రించబడినదే. కొన్ని ప్రవర్తనలు వారికి స్వభావరీత్యా కలుగుతాయి. పూర్తిగా అంధకారము, మొత్తం చీకటిలో అల్లాహ్ తఆలా ఏ వస్తువును పుట్టించ లేదు. కాని సత్పథం అనగా ఇస్లాం తప్ప ఏదేని స్వభావిక విశిష్టత పరలోక మోక్షంనకు కారణం కాజాలదనే విషయం నిజమే. ఎందుకనగా విశ్వాసం, దైవ జ్ఞానం, సన్మార్గం, దైవ చింతనయే ఉ త్తమోత్తమ విశిష్టత. అదే లేనప్పుడు ఇతర విశిష్టతలు పనికి రావు. ఇంకా మీర్ గారిలో స్థిరత్వం ఉన్నప్పటి దివ్యవాణి ఇది. ఎంతో అద్భుత వినమ్రపూర్వక శక్తి వారిలో ఉండెను. నేను ఇలాగే స్థిరంగా ఉంటానని వారు కూడ మనసులో భావించే వారు. కనుక అల్లాహ్ తఆలా వారిలోనున్న అప్పటి పరిస్థితిని తెలిపెను. ప్రస్తుత పరిస్థితిని బట్టి సమాచారమిస్తాడనే విషయం సువార్తవాణీల బోధనలలో ఉన్నట్లు అందరికి తెలిసినదే. ఒకడు అవిశ్వాసి అయినచో అతని పేరు అవిశ్వాసుడనే పలకరిస్తాడు. ఒక వేల అతడు విశ్వాసిగా సిర్థంగా ఉన్నచో ఆ స్థితిలో అతని పేరు విశ్వాసి, విధేయుడు, స్థిరస్తుడనే పెట్టును. దైవశాసనంలో ఇందుకు అనేక ఉ దాహరణలు గలవు. పైన తెలుపబడిన మీర్ గారు సుమారు పది సంవత్సరాల వరకు చాలా విధేయత, అభిమానం, స్థిరత్వంతో నా విధేయులలో ఉన్నారనే విషయంలో సందేహం లేదు. విధేయత ఉత్సాహం వలన బైఅత్ చేస్తున్నప్పుడు తాను మాత్రమే కాక తమ చిరంజీవులు, మిత్రులు, స్నేహితులు, బంధువులను కూడ ఈ సంస్థలో చేర్పించారు. ఈ పది సంవత్సరాలలో ఎంత వినయం, అభిమానంతో నాకు ఉత్తరాలు పంపారో వాటి అంచనాను నేను ప్రస్తావించ లేను. ఇలాంటి అంశంతో

వారు పంపిన ఉత్తరాలు ఇప్పటికి సుమారు రెండు వందల వరకు నా వద్ద ఉన్నాయి. వాటిలో వారు గొప్ప రీతిలో వినయం, నిరాడంబరత, విధేయతను ప్రస్తావించారు. ఇంత వరకు మాత్రమే ఆగక కొన్ని ఉత్తరాలలో తమ స్వప్నాలను కూడ వ్రాశారు. నేను అల్లాహ్ తఆలా ద్వారా పంపబడినట్లు, నా వ్యతిరేకులు అసత్య మార్గంలో వున్నట్లు వాటిలో ధృవీకరించబడెను. ఆయా స్వప్నములలో వారు నా వెంట శాశ్వతంగా ఉంటానని తెలిపిరి. అనగా వారు ఇహపర లోకాలలో మా వెంట ఉందురు. ఇలాగే ప్రజలలో వారు చాలా ఎక్కువగా ఈ స్వప్నములను ప్రచారం చేశారు, తమ అభిమానులు, బంధు, మిత్రులకు తెలిపినారు. ఒక వ్యక్తి ఇంత ఉత్సాహంతో తమ వినమ్రతను చాటుకున్నప్పుడు అతని ప్రస్తుత స్థితి గురించి ఇతడు ఇప్పుడు స్థిరంగా ఉన్నాడని, తొణికిసలాడడం లేదని సువార్తవాణి అందుట వ్యతిరేకమైన విషయమేమి కాదు. చాలా సువార్తవాణీలు ప్రస్తుత స్థితి గురించి అందుతుంటాయి. దానికి ముందటి మరియు తర్వాతి సంఘటనలతో ఎలాంటి సంబంధం ఉండదు. మానవుడు జీవించి ఉన్నంత వరకు అతని దుష్టాంతం ఏమియును చెప్పలేమనే విషయం విధితమే. ఎందుకనగా మానవుని హృదయం వైభవోపేతుడైన అల్లాహ్ చేతిలో ఉన్నది. మీర్ గారి విషయమటుంచితే అల్లాహ్ తఆలా కోరినచో ఒక కఠిన హృదయుడు, మూసుకుపోయిన హృదయం గల వ్యక్తిని కూడ ఒక్క క్షణంలో సత్యం వైపు మరల్చవచ్చును. సారాంశమేమనగా ఈ సువార్తవాణి ప్రస్తుత స్థితిని సూచిస్తుంది. అంతం గురించి ఇదెలాంటి నిదర్శనం కాదు. అంతం ఇంకా బహిర్గతం కాలేదు. చాలా మంది సత్యవంతులను విడిచి పెట్టారు, గట్టి శత్రువులైనారు. కాని తర్వాత ఏదేని దైవ మహిమను తిలకించి పశ్చాత్తాపానికి గురై విచ్చలవిడిగా రోధించారు, తమ పాపంను అంగీకరించి తిరిగి వచ్చారు. మానవుని హృదయం అల్లాహ్ తఆలా చేతిలో ఉంది. వివేకవంతుడైన అల్లాహ్

పరీక్షలు సదా వెంటాడుతూనే ఉంటాయి. అందుకే మీర్ గారు ఏదేని తమ రహస్య తప్పిదం లేదా లోపం వలన పరీక్షలో పడ్డారు. అనంతరం ఇదే పరీక్ష ప్రభావం వలన సత్యపు ఉత్సాహం వలన ఇబ్బందికి గురైనారు, ఈ ఇబ్బందితో అభిమానరహిత అపరిచిత్వం ఏర్పడి అపరిచిత్వంతో అగౌరవం, అగౌరవం నుండి హృదయం మూసుకు పోయి, హృదయం మూసుకుపోయిన తర్వాత బహిరంగ శత్రుత్వం, అనంతరం అవమానం, అమర్యాద, అవహేళన ఏర్పడినది. ఇది గుణపాఠ స్థితి. ఎక్కడి నుండి ఎక్కడికి దిగజారినారో చూడండి. మీర్ అబ్బాస్ అలీ స్థితి ఇట్లగునని ఎవరైనా ఊహించారా. సర్వశక్తిమంతుడు కోరినది చేస్తాడు. వారి హితం కొరకు నా మిత్రులు దుఆ చేయవలెను. నేను కూడ దుఆ చేయుదను. ఇన్షాఅల్లాహ్. మీర్ అబ్బాస్ అలీ వినయం ఏ స్థాయికి చేరి ఉండునో, ఎటువంటి స్వప్నములను వారెల్లప్పుడు వివరించేవారో, ఎంతటి వినయ పూర్వక పదాలు, గౌరవ విషయాలతో వారు ఉత్తరం వ్రాసేవారో తెలుపుటకు వారి కొన్ని ఉత్తరాలు ఉదాహరణగా ఇచట వ్రాయాలని ఆశించాను. కాని ఈ చిన్న పుస్తకంలో అందుకు అవకాశం లేదు. మరో సందర్భంన అవకాశాన్ని బట్టి వ్యక్తపరుస్తాను. ఇన్షాఅల్లాహ్. మానవుని మార్పులకు ఇదొక ఉదాహరణ. వారి హృదయంలో ఎల్లప్పుడు దైవ వైభవం, నిజమైన భక్తి, భయం ఉండెడిది. తమ ఉత్తరాలలో నా గురించి ప్రపంచంలో దైవ ఖలీఫా అని వ్రాసేవారు. ఇప్పుడు వారి పరిస్థితి ఎలా మారింది. కావున అల్లాహ్ తఆలాతో భయపడండి! అతడు తన కరుణతో మాత్రమే మీ హృదయాలను సత్యంపై నిలపాలని, తప్పుల నుండి రక్షించాలని దుఆ చేస్తూ ఉండండి. తమ స్థిరత్వాలను నమ్ముకొని ఉండ కండి. స్థిరత్వంలో ఫారూక్ రజియల్లాహు అన్హును మించిన వారు మరొకరున్నారా! వారికి కూడ ఒక్క క్షణం కొరకు పరీక్ష ఎదురయ్యెను. అల్లాహ్ తఆలా హస్తం వారిని రక్షించనిచో పరిస్థితి ఏమయ్యేదో అల్లాహ్

తతాలాకే తెలుసు. అబ్బాస్ అలీ గారి తప్పిదం వలన నాకు చాలా బాధ కలిగినది. కాని నేను గమనించగా తెలిసినదేమనగా నేను హజ్రత్ ఈసా అలైహిస్సలాం లక్షణంతో వచ్చాను. కావున వినమ్రతను ప్రకటించు కొందరి సంఘటనల ఉదాహరణ కూడ వ్యక్త మగుట అనివార్యమే. హజ్రత్ ఈసా అలైహిస్సలాం కొందరు దగ్గరి విశిష్ట స్నేహితులను ప్రశంసిస్తు సువార్తవాణి కూడ అందెను. కాని తుదకు వారు హజ్రత్ ఈసా అలైహిస్సలాం నుండి దూరమైనారు. యహూదా ఇస్క్ర్యూతీ హజ్రత్ ఈసాకు ఎంత సమీప మిత్రునిగా ఉండెను. ఒకే పాత్రలో హజ్రత్ ఈసాతో కలిసి భోజనం చేసేవాడు. ఎంతో అభిమానం చాటుకునేవాడు. అతనికి స్వర్గపు పన్నెండవ ఆస్థాన శుభవార్త ఇవ్వబడెను. ఇలాగే పీటర్ ఎంతటి సత్యమూర్తునిగా ఉండెను. అతని గురించి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఇట్లనెను. ఆకాశపు తాళం చెవులు అతని చేతిలో ఉన్నాయి. తోచిన వారిని స్వర్గంలోకి పంపవచ్చును తోచిన వారిని నిలువరించవచ్చును. తుదకు అతడు చూపిన నిర్వాకం బైబిల్ పాఠకులకు తెలుసు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఎదురుగా నిలబడి, వారి వైపు సంజ్ఞ చేస్తూ నేను ఈ వ్యక్తిపై శాపం వేస్తున్నానని గట్టిగా అరిచెను. మీర్ గారింకా ఈ స్థాయికి దిగజారలేదు. రేపు ఏమి జరుగునో ఎవరికి తెలుసు. వాస్తవానికి మీర్ గారి అదృష్టంలో తప్పిదం వ్రాసి ఉండెను. اَصۡلُهَا ثَابِتٌ లో గల స్త్రీ లింగ వచనం ఈ విషయాన్ని సూచిస్తుంది. కాని బటాల్వీ గారి అపోహ మీర్ గారి తప్పిదాన్ని మరింత పెంచి వేసెను. మీర్ గారు ఒక అమాయక స్వభావికులు. ధార్మిక సూక్ష్మ విషయాల పట్ల వారికి అవగాహన లేదు. హజ్రత్ బటాల్వీ గారు మొదలగువారు తమ పీడనపు పిలుపులతో వారిని ఇట్లు మరింత రెచ్చగొట్టెను. ఫలానా వాక్యం ఇస్లాం విశ్వాసానికి విరుద్ధంగా ఉంది, ఫలానా పదం అగౌరవంగా ఉంది. నా అనుచరుల గురించి لَاُغۡوِيَنَّهُمۡ اَجۡمَعِيۡنَ వారినందరిని దుర్మార్గులుగా చేయుదును నేను తప్పక

వారిని చేస్తానని షేక్ బటాల్వీ ప్రమాణం చేశాడని నేను విన్నాను. సత్యమూర్తులను మినహాయించే విధంగా షేక్ నజ్దీ వలె వీరి మాటలలో ఎలాంటి వెసులు బాటు లేదు. మార్గభ్రష్టులైన కొందరు సభ్యుల వలన వారు చాలా సంతోషంగా ఉన్నారు. కాని ఒక శాఖ ఎండి పోవడంతో మొత్తం తోట నాశనం కాదని వారికి గుర్తుండవలెను. అల్లాహ్ తఆలా కోరిన శాఖను ఎండబెట్టి కోసివేస్తాడు. దాని బదులు పుష్పములు, ఫలములతో నిండిన మరి కొన్ని శాఖలను అల్లాహ్ తఆలా పుట్టిస్తాడు. ఈ జమాఅత్ నుండి ఒక్కరు బయటికి వెళ్ళిపోయినచో అతని బదులు ఇరవై మందిని అల్లాహ్ తఆలా ఇందులో చేర్చుతాడని బటాల్వీ గారు గుర్తుంచుకోవలెను. ఈ సూక్తి గురించి గ్రహించండి.

فَسَوْفَ يَأْتِي اللّٰهُ بِقَوْمٍ يُّحِبُّهُمْ وَيُحِبُّوْنَهٗٓ اَذِلَّةٍ عَلَى الْمُؤْمِنِيْنَ اَعِزَّةٍ عَلَى الْكٰفِرِيْنَ

(అల్ మాయిదహ్:5/55) అల్లాహ్ ప్రేమించు వారిని, వారు అతనిని విశ్వసించు వారిని తొందరలోనే సృష్టించును. వారు విశ్వాసుల పట్ల దయ చూపువారు, అవిశ్వాసుల పట్ల కఠినంగా ప్రవర్తించువారై వుందురు.

చివరగా మేము పాఠకులకు తెలుపునదేమనగా మీర్ అబ్బాస్ అలీ గారు 12 డిసంబర్ 1891 నాడు ఒక వ్యతిరేక కరపత్రంను కూడ ముద్రించారు. అది అమర్యాద, అవమానకర పదాలతో నిండి ఉన్నది. ఆయా పదాలతో మాకెలాంటి సంబంధం లేదు. హృదయం దారి తప్పినప్పుడు నాలుక కూడ దారి తప్పుతుంది. కాని ఆ కరపత్రంలోని మూడు విషయాలకు సమాధానమిచ్చుట అనివార్యం.

**ఒకటి:** మీర్ గారి హృదయంలో ఢిల్లీ చర్చల వివరాలు తప్పుగా పాతుకున్నాయి. ఈ అనుమానంను దూరం చేయుటకు నా ఈ కరపత్రం సరిపోతుంది. కాని మీర్ గారు దీనిని శ్రద్ధతో చదవవలెను.

**రెండవది:** నేనొక నేచరీ (ప్రకృతిని విశ్వసించే వ్యక్తి)నని, దైవ మహిమల తిరస్కృతుడనని, లైలతుల్ ఖద్ర్‌ను నిరాకరిస్తానని, ప్రవక్తృత్వ ప్రకటన

కర్తనని, పవిత్ర ప్రవక్తలను అవమానిస్తానని, ఇస్లాం విశ్వాసాలను విస్మరిస్తానని మీర్ గారు తీవ్ర తప్పిదంలో పడి ఉన్నారు. ఇటువంటి అపోహాలను తొలగించుటకు త్వరలోనే ఈ అంశం గురించి ఒక పుస్తకం నా తరపున ముద్రించబడునని నేను వాగ్దానం చేస్తున్నాను. మీర్ గారు ఆ పుస్తకంను పఠించినచో అల్లాహ్ తఆలా అనుగ్రహ షరతుతో తమ నిరాధార, అసత్య అపోహాల వలన తీవ్ర పశ్చాత్తాపానికి గురవుదురు.

**మూడవది:** మీర్ గారు తమ ఈ కరపత్రంలో తమ విశిష్టతలను తెలుపుతు వారికి ప్రవక్తల వలె మహిమలు ప్రదర్శించే శక్తి ఉన్నదని వ్రాశారు. ఈ కరపత్రంలో నా గురించి వారిట్లు వ్రాశారు. ఈ విషయంలో నాతో పోటీ పడలేదు. మనమిద్దరం ఒక మస్జిద్‌లో కూర్చుద్దామ్. మీరు నాకు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దర్శనం చేయించి తమ దావాలను ధ్రువీకరింప చేయండి లేదా నేను దర్శనం చేయించి తీర్మానం చేయించెదను. మీర్ గారి ఈ వ్యాసం నన్ను మాత్రమే ఆశ్చర్యానికి గురి చేయక అవగాహన కలిగిన ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కోరినప్పుడల్లా దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సందర్శించి విషయాలను అడిగి తెలుసుకొనడమే కాక ఇతరులకు కూడ చూపించే శక్తి ఉన్నచో నా గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధ్రువీకరణ పొందనిదే ఎందుకు బైఅత్ చేశారు. పది సంవత్సరాల వరకు ఎందుకు అనుచరుల వర్గంలో ఉన్నారు. ఒక్క సారి కూడ ఎందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్వప్నంలో రాలేదు. ఈ అసత్యుడు, మోసగాడి, అధర్ముని బైఅత్ ఎందుకు చేస్తున్నావు? ఎందుకు తమను తాము దుర్మార్గంలో పడవేసుకుంటున్నావని ఎందుకు తెలుపలేదు. మాట మాటకు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానంనకు చేరుకొని, వారి ఉపదేశాల మేరకు నడుచుకొను, వారితో అభిప్రాయం, సలహా తీసుకొను వ్యక్తి వరుసగా

మొత్తం పది సంవత్సరాల వరకు ఒక అసత్యుని, మోసగాని కుట్రలో ఎలా చిక్కుకొని ఉండగలడో, అల్లాహ్, అతని ప్రవక్త శత్రువు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానపర్చువాడు, పాతాళానికి పడిపోయిన వ్యక్తి అనుచరునిగా ఎలా ఉండగలడో ఎవరైనా వివేకవంతులు అర్థం చేసుకోగలరా! ఇంకా ఆశ్చర్యం కలిగించే విషయమేమనగా మీర్ గారి కొందరు స్నేహితులు ఇట్లు తెలుపుతున్నారు. వారు కొన్ని స్వప్నముల ను మాకు తెలుపుతు ఇట్లు చెప్పారు. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను స్వప్నంలో దర్శించాను. నేను నిజంగానే అల్లాహ్ ఖలీఫాను, ధర్మ సంస్కర్తనని నా గురించి వారు సల్లల్లాహు అలైహి వసల్లం ధ్రువీకరించారు. నా దావా ధ్రువీకరణను తెలుపు కొన్ని స్వప్నముల ప్రస్తావన గల వారు కొన్ని ఉత్తరాలు నాకు కూడ వ్రాశారు. మీర్ గారు స్వప్నంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సందర్శించ గలిగినచో వారింతకుముందు దర్శించినది నమ్మశక్యమని ఒక న్యాయమూర్తి అర్థం చేసుకోగలడు. ఒకవేల ఆ స్వప్నములు నమ్మశక్యం కానిచో, అవి దుష్ట స్వప్నములు అయినచో భవిష్యత్తులో కూడ ఇటువంటి స్వప్నములు నమ్మదగ్గవి కాజాలవు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దర్శన ప్రకటన ఎంత అవివేకమైనదో పాఠకులు అర్థం చేసుకోగలరు. సరియైన హదీస్ ప్రకారం ప్రవక్త దర్శన విషయంలో షైతాన్ ప్రమేయం లేదనుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖం కనిపించ వలెను. లేనిచో సందేశహరుల రూపంలో షైతాన్ కనిపించుట సమంజసమే కాదు నిజమైన విషయమే. శాపగ్రస్తుడైన షైతాన్ అల్లాహ్ తఆలా రూపంలోనే కాక దేవుని సింహాసన వైభవంను కూడ చూపించ గలడు. కావున ప్రవక్తల రూపాన్ని ప్రదర్శించుట అతనికి కష్టమేమిటి. ఎవరికైనా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దర్శనం లభించినా ఆ దర్శనం నిజంగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దర్శనమనే నమ్మకం ఎలా కలుగును.

ఎందుకనగా ఈ కాలపు ప్రజలకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖం సరిగ్గా తెలియదు. ముఖం కనిపించని దర్శనంలో షైతాన్ ప్రమేయం సబబే. కావున ఈ కాలపు ప్రజల కొరకు నిజమైన దర్శన లక్షణమేమనగా ఆ దర్శనంతో పాటు కొన్ని మహిమలు, ప్రత్యేక లక్షణాలు కూడ ఉండవలెను. వాటి వలన ఈ స్వప్నం లేదా దర్శనం అల్లాహ్ తఆలా తరపున అని నమ్మకం కలుగవచ్చును. ఉదా॥ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందస్తుగా కొన్ని శుభవార్తలను తెలియచేయవలెను లేదా కొన్ని దుఆల ఆమోదం గురించి ముందుగానే సమాచారం అందించవలెను లేదా ఇంతకు ముందెవరు వ్రాయని, ప్రస్తావించని పవిత్ర ఖుర్ఆన్‌లోని కొన్ని సూక్తుల జ్ఞానములు, విద్యలను తెలియ చేయవలెను. నిస్సందేహంగా అటువంటి స్వప్నం నిజమని భావించవచ్చును. లేనిచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా స్వప్నంలో వచ్చి ఫలానా వ్యక్తి అవిశ్వాసి, దజ్జాల్ అని చెప్పారని ఒక వ్యక్తి దావా చేసినచో అది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వాక్యమని లేదా షైతాన్‌దని లేదా స్వప్నం చూసిన వ్యక్తి స్వతహాగా తెలివితేటలతో సృష్టించాడని ఎవరు తీర్పు చెప్పగలరు. నిజంగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వప్నంలో వచ్చే శక్తి మీర్ గారికున్నచో మాకు తప్పక చూపించాలనే బాధ మేము మీర్ గారికివ్వదలచలేదు. వారు స్వంతంగా దర్శించినట్లు నిరూపించినచో మరియు పైన తెలిపిన నాలుగు లక్షణాల ద్వారా వారు నిజంగానే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించినట్లు సాక్ష్యాధారాలతో నిరూపించినచో మేము అంగీకరింతుము. పోటీ చేయాలనే ఉత్సాహమే వారికున్నచో మేము ఈ కరపత్రంలో ప్రస్తావించిన విధంగా మాతో పోటీ పడవలెను. వాస్తవానికి వారి ప్రవక్త దర్శన శక్తిలోనే మాకు అనుమానం గలదు. వారు ప్రవక్తను చూపించగలరనే వారి ప్రకటన ను నమ్మే ప్రసక్తే లేదు. మొదటి పరీక్ష దశ ఏమనగా ప్రవక్తను దర్శించే

ప్రకటనలో వారు సత్యులా లేక అసత్యులా. సత్యులైనచో తమ ఏదేని స్వప్నం లేదా దర్శనంను ప్రచురించవలెను. అందులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించినట్లు ప్రకటన ఉండవలెను, అందులో తమ దర్శనంకు గుర్తుగా ఫలానా ఫలానా భవిష్యవాణి, దుఆ ఆమోద మరియు విజ్ఞానములు, విద్యలను బహిర్గతం చేసి ఉండవలెను. అనంతరం ప్రవక్తను చూపించే దావా చేయవలెను. సత్యంను బలపర్చు ఉద్ధేశంతో చెప్తున్నాను మీర్ గారు ఖాదియాన్ రాగలరు, ఇక్కడ మస్జిద్ ఉన్నది, రాక పోకల ఖర్చులు మరియు భోజన ఖర్చులన్ని నేను భరించుటకు సిద్ధంగా ఉన్నాను. ఇదంతా నోటి మాటలు తప్ప ఏమియును చూపలేరని నేను పాఠకులందరికి తెలియచేస్తున్నాను. వచ్చినను తమ పరువు తీసుకుంటారు. బైఅత్ చేసిన అనుచరులలో ప్రవేశించి, పది సంవత్సరాల వ్యవధి వరకు నన్ను అల్లాహ్ ఖలీఫా, ఇమామ్, సంస్కర్తగా ప్రకటిస్తు తమ స్వప్నములను తెలియచేసిన వ్యక్తి తమ దావాలో సత్యవంతుడు కాగలడా బుద్ధిమంతులు ఆలోచించగలరు. మీర్ గారి స్థితి చాలా దయనీయ స్థితిగా ఉంది. దేవుడు వారిని కరుణించు గాక! బహిర్గతమయ్యే భవిష్యవాణీల కొరకు నిరీక్షించవలెను. ఇజాలా ఔహామ్ పుస్తకం పుట 855 చూడండి, ఇజాలా ఔహామ్ పుస్తకం పుట 635 మరియు 394 లను శ్రద్ధగా చదవండి. 10 జూలై 1887 నాటి కరపత్రంలోని భవిష్యవాణి కొరకు నిరీక్షించండి. దానికి తోడుగా ఈ సువార్తవాణి కూడ ఉంది.

وَيَسْئَلُوْنَكَ أَحَقٌّ هُوَ - قُلْ اِىْ وَرَبِّىْٓ اِنَّهٗ لَحَقٌّ وَمَآ اَنْتُمْ بِمُعْجِزِيْنَ -
زَوَّجْنَا كَهَا لَا مُبَدِّلَ لِكَلِمَاتِىْ - وَاِنْ يَّرَوْا اٰيَةً يُّعْرِضُوْا وَيَقُوْلُوْا سِحْرٌ مُّسْتَمِرٌّ -

అనగా ఇంకా ఇది నిజమేనా అని వారడుగుతున్నారు. చెప్పుము. అవును. నా దేవుడైన పోషకుని ప్రమాణంతో ఇది నిజమే. ఈ విషయాన్ని జరగకుండా మీరు నిలువరించలేరు. మేమే స్వయంగా ఆమెతో నీ నికాహ్ నిర్ణయించాము. నా మాటలను ఎవరు మార్చలేరు. సంకేతంను చూసి

ముఖము త్రిప్పుకుంటారు, స్వీకరించరు, ఇదేదో గట్టి మోసము లేదా పక్కా మంత్రమని అందురు.

۱۱-۱۵-۲۳-۱-۲۸-۲-۲۶-۲-۲۷-۲-۱۴-۲۷-۲۸
۱۱-۱۴-۳۴-۱۱-۱۶-۴۷-۲۷-۲۸-۱-۱۰-۱۴-۲۷-۲-۱
۱-۱۰-۱۴-۲۳-۷-۱۴-۱۱-۳۴-۲۳-۳۴-۵-۱-۷
۲-۱۴-۱-۵-۷-۱-۲-۷-۱۴-۱-۱۶-۱۱-۳۴-۷-۱-۳۴-۷-۲۸-۵-۱۴
۷-۱-۲۸-۲-۱۴ 

అసలు పుస్తకంలో వ్రాయబడిన కొన్ని సంఖ్యలు మరియు చిత్రాలను ఇచట పొందుపర్చనైనది. పై సంఖ్యలను కుడి నుండి ఎడమ వైపునకు ఈ విధంగా పఠించగలరు.

28-27-14-2-27-2-26-2-28-1-23-15-11
1-2-27-14-10-1-28-27-47-16-11-34-14-11
7-1-5-34-23-34-11-14-7-23-14-10-1
14-5-28-7-34-1-7-34-11-16-1-14-7-2-1-7-5-1-14-2
14-2-28-1-7

**والسلام علی من فهم اسرارنا و اتبع الهدی**

మా రహస్యాలను అర్థం చేసుకొని సన్మార్గాన్ని అనుసరించిన వారిని అల్లాహ్ కరుణించుగాక!

దయామయుడైన ఉపదేశకుడు
భవదీయుడు
మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్
27 డిసంబర్ 1891

# సమాచారం

బైఅత్ ప్రతిజ్ఞ చేసి ఈ సంస్థలో ప్రవేశించిన విధేయులకు తెలియ చేయునదేమనగా ప్రాపంచిక ప్రేమ తగ్గి తమ దయామయుడైన అల్లాహ్, ఆమోదించబడిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ హృదయంను జయించుట, పరలోక ప్రయాణం కష్టతరంగా మారని స్థితి ఏర్పడుటయే బైఅత్ ఉద్దేశం. ఈ ఉద్దేశంను పొందుటకు సత్సంగంలో సమయం గడుపుట, తమ జీవితంలోని ఒక భాగంను ఈ మార్గంలో గడుపుట అనివార్యం. తద్వారా అల్లాహ్ తఆలా కోరినచో ఏదేని గట్టి నిదర్శనంను తిలకించడంతో బలహీనత, శక్తిహీనత, సోమరితనం దూరం కావచ్చును. ఇలా అల్లాహ్ తఆలా తమను అనుగ్రహించాలని ఎల్లప్పుడు చింతించ వలెను, ప్రార్థన చేయవలెను. ఈ అనుగ్రహం లభించనంత వరకు అప్పుడప్పుడు తప్పక భేటి కావలెను. బైఅత్ చేసి సంస్థలో ప్రవేశించిన తర్వాత భేటి అగుటకు చింతించకపోవడంతో ఇటువంటి బైఅత్ బొత్తిగ అశుభం, కేవలం ఒక ఆచారంగా మాత్రమే మిగిలిపోవును. స్వభావరీత్యా బలహీనత లేదా ఆర్థిక స్థోమత లేనందున లేదా దూరం వలన ఇక్కడికి వచ్చి సత్సంగంలో ఉండుట లేదా ఒక సంవత్సరంలో ఇబ్బందులను ఎదుర్కొని భేటి అగుటకు కొన్ని సార్లు వచ్చుట ప్రతి ఒక్కరికి సాధ్యం కాకపోవచ్చును. ఎందుకనగా భేటి అగుటకు పెద్ద పెద్ద బాధలను, పెద్ద పెద్ద ఇబ్బందులను తట్టుకొని వచ్చేంతటి ఉత్సాహం ఇంకా చాలా మందిలో ఏర్పడలేదు. అందుకే ప్రతి సంవత్సరం మూడు (3) రోజుల సభను నిర్వహించుట సముచితమని అనిపిస్తుంది. తద్వారా ఆరోగ్యం, సమయం లభించి, ఇతర ఆటంకాలేమి ఎదురుకానిచో విధేయులందరు ఇందులో నిర్ణీత తేదీలలో హాజరు కావచ్చును. నా దృష్టిలో ఆయా తేదీలు 27

డిసంబర్ నుండి 29 డిసంబర్ నిర్ణయించడం ఉత్తమమని నేను భావిస్తున్నాను. నేడు అనగా 30 డిసంబర్ 1891 తర్వాత మన జీవితంలో 27 డిసంబర్ తేదీ వచ్చినచో శక్తి వంచన లేకుండా అల్లాహ్ కొరకు దైవ ప్రవచనాలు వినుటకు, ప్రార్థనలో పాల్గొనుటకు మాత్రమే ఈ తేదీలలో తప్పక హాజరు కావలెను. ఈ సభలో విశ్వాసం, నమ్మకం, విజ్ఞానంనకు పురోగతి కలిగించుటకు అనివార్యమైన చైతన్యవంతమైన, విజ్ఞానపూరిత విషయాలు వినిపించబడును. ఆయా మిత్రులను అల్లాహ్ తఆలా తన వైపు ఆకర్షించాలని, తన కొరకు స్వీకరించాలని, వారిలో పవిత్ర మార్పు కలిగించాలని ప్రత్యేకంగా దుఆలు చేయబడును, శ్రద్ధ చూపబడును, అత్యంత కరుణామయుడైన అల్లాహ్ ఆస్థానంలో దుఆ చేయుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించబడును. ఈ సభలలో కలిగే మరో తాత్కాలిక ప్రయోజనం ఏమనగా ప్రతి క్రొత్త సంవత్సరం ఎందరు క్రొత్త సోదరులు ఈ జమాఅత్‌లో చేరుతారో వారు ఈ నిర్ణీత తేదీలో హాజరై తమ పాత మిత్రులను ప్రత్యక్షంగా చూసుకొని పరిచయం చేసుకొని పరస్పరం ఆప్యాయత, అనురాగ బంధంను పెంచుకో గలరు. ఈ మధ్య కాలంలో మృతి చెందిన సోదరుని క్షమాపణ కొరకు ఈ సభలో దుఆ కూడ చేయబడును. సోదరులందరిని ఆధ్యాత్మికంగా ఏకము చేయుటకు, వారిలో గల అపరిచిత్వము, దాంబికమును లేకుండా చేయుటకు వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఆస్థానములో ప్రయత్నించబడును. ఈ ఆధ్యాత్మిక సభలో ఇంకా అనేక ఆధ్యాత్మిక ప్రయోజనాలు, లాభాలు ఏర్పడును. అవి సమయానుకూలము వ్యక్తమవుతుండును ఇన్‌షా అల్లాహ్. తక్కువ స్థోమత గల వారు ముందస్తుగానే ఈ సభలో పాల్గొనుటకు చింతించుట సమంజసమగును. ఒక ప్రణాళికబద్ధంగా ఖర్చులు కొంత మేరకు తగ్గించుకొని ప్రతి రోజు లేదా ప్రతి నెల కొంచెం కొంచెం నగదును ప్రయాణ ఖర్చుల కొరకు సమకూర్చుకొని విడిగా దాచి పెట్టుకున్నచో

ఇబ్బంది లేకుండా ప్రయాణ ఖర్చులు పూర్తి కావచ్చును. ఒక రకంగా ఈ ప్రయాణం ఉచితంగా చేసినట్లుండును. ఈ ప్రతిపాదనను ఆమోదిస్తున్న సభ్యులు ఇప్పటి నుండే నాకు విడిగా ప్రత్యేకంగా సమాచారం అందించిన చో బాగుండును. తద్వారా అటువంటి సభ్యుల పేర్లు ఒక ప్రత్యేక పట్టికలో వ్రాయబడును. స్థోమతగలవారు నిర్ణీత తేదీలలో తమ భవిష్యత్తు జీవితంలో తప్పక హాజరవుతామని ప్రతిజ్ఞ చేయవలెను. ప్రయాణం చేయుట అసాధ్యమైన సమయంలో తప్ప మనస్ఫూర్తిగా సంకల్పించి హాజరు కావలెను. ఇప్పుడు ధార్మిక అభిప్రాయాల సేకరణ కొరకు 27 డిసంబర్ 1891వ తేదీన సభ నిర్వహించబడెను. అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే ఇబ్బందులను ఎదుర్కొని ఈ సభకు హాజరైన వారికి అల్లాహ్ తఆలా ఉత్తమ ఫలితమందించుగాక! వారి ప్రతి అడుగుకు పుణ్యం ప్రసాదించు గాక! ఆమీన్ సుమ్మ ఆమీన్.

# ప్రకటన

మా వద్ద ఫతహ్ ఇస్లాం, తౌజీహ్ మరామ్ పుస్తకములు కొన్ని సంఖ్యలో మిగిలే ఉన్నాయి. వాటి ధర ఒక్క రూపాయి. ఇలాగే ఇజాలా ఔహామ్ పుస్తకాలు కూడ కొన్ని ఉన్నాయి. ఒక్కో పుస్తకం ధర మూడు రూపాయలు. తపాలా ఖర్చులు విడిగా చెల్లించవలెను. కొనుగోలు చేయదలచినవారు తెప్పించుకోగలరు. చిరుమానా: ఖాదియాన్, జిల్లా గుర్దాస్‌పూర్, నా పేరున ఉత్తరం వ్రాయవచ్చును. లేదా పట్యాలాలో నివాసముంటున్న మీర్ నాసిర్ నవాబ్ గారు నదుల శాఖలో చిత్రపటాల చిత్రకారుని వద్ద నుండి కూడ తెప్పించుకోగలరు. ఇలాగే పంజాబ్ ప్రెస్ సియాల్కోట్ నుండి మౌల్వీ గులాం ఖాదిర్ గారు ఫసీహ్ ముద్రణాలయ యజమాని వద్ద కూడ ఈ పుస్తకాలు నిలువ ఉన్నాయి. అక్కడి నుండి తెప్పించుకోగలరు.

# ASMANI FAISLA

(IN TELUGU)

*By*

Hazrat Mirza Ghulam Ahmad
The Promised Messiah and the Imam Mahdi (as)